
నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 152 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 25 - 06 - 2023 ) | పేజీలు : 9


## వైసీపీ క్రిమినల్ కోటలను బద్దలు కొడదాం

* డి గ్యాంగ్ అరాచకాలను అరికట్టకపోతే భవిష్యత్తు లేదు
* ఇప్పటికే రాష్ట్రం బిహార్ కంటే దారుణంగా తయారైంది
* నాయకులను చూసి, కార్యకర్తలూ అరాచకవాదులుగా తయారవుతున్నారు
* ప్రశాంతమైన కాకినాడను క్రిమినల్స్ అడ్డాగా మార్చేస్తున్నారు
* కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మదమెక్కి మాట్లాడుతున్నాడు
* కాకినాడలో వారాహి విజయయాత్ర బహిరంగసభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

**# AP_CM_BENAMI, #AP_CM_D_GANG, #YSJaganaAndGang, #YSJaganBenmi**



**న్యూస్ ( జనస్వరం ) :** 'మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ కనుక గెలిస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మర్చిపోవచ్చు. ఇప్పటికే బిహార్ కంటే దారుణమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అడుగడుగునా అవినీతి, మహిళల అక్రమ రవాణా, గంజాయి మత్తు, ఇసుక దోపిడీ, స్థలాల కబ్జా ఇలా ప్రతి విషయంలోనూ సామాన్యులు పడుతున్న వేదనలు నిత్యం చూస్తున్నాం. పెన్షనర్స్ హెవెన్ గా ప్రశాంతమైన నగరంగా పేరున్న కాకినాడను క్రిమినల్స్ కి అడ్డాగా మార్చేస్తోంది వైసీపీ ప్రభుత్వం.
కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అరాచకాలు పరాకాష్టకు చేరాయి. మరోసారి ఇలాంటి డి గ్యాంగులు గెలిస్తే, పూర్తిగా మన ఇళ్లను కూడా దోచుకునే పరిస్థితి వస్తుంద'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ అన్నారు. వారాహి విజయ యాత్రలో భాగంగా కాకినాడలో సర్పవరం జంక్షన్ లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభలో శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కాకినాడ నగర నడిబొడ్డున ఉండి చెబుతున్నాను..
ఈ నగరం ఎమ్మెల్యే డెకాయిట్ చంద్రశేఖర్ రెడ్డిని కాకినాడలో మరోసారి గెలవకుండా పవన్ కళ్యాణ్ చూసుకుంటాడు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తాత కాలం నుంచి ఇలాంటి అరాచకాలే. చంద్రశేఖర్ రెడ్డి తాత అక్రమ బియ్యం, దొంగనోట్లు, దౌర్జన్యాల్లాంటివి చేస్తుంటే అప్పట్లో ఈ జిల్లాకు ఎస్పీగా వచ్చిన ఐపీఎస్ అధికారి శ్రీ డీటీ నాయక్ అతన్ని నడిరోడ్డు మీద చేతులకు బేడీలు పోలీసు జీపు వెనుక నడిపించారు. మళ్లీ ఈ డి గ్యాంగు డెకాయిట్ చంద్రశేఖర్ రెడ్డిని ఈ భీమ్లానాయక్ కూడా అదే తీరున రోడ్డుపై నడిపేంచే రోజులు అతి దగ్గర్లోనే ఉన్నాయి. అధికార మదం ఎక్కి, తాగిన మైకంలో ఈ ఎమ్మెల్యే నా మీద నోటికొచ్చినట్లు మాట్లాడాడు. దిగజారి మరీ బూతులు పచ్చిగా తిట్టాడు. నన్ను తిట్టినందుకు కోపం వచ్చి ఎమ్మెల్యే ఇంటి ఎదుట నిరసన తెలిపేందుకు జనసైనికులు, వీర మహిళలు వెళితే ఎమ్మెల్యే అనుచరులు వారిపై దాడులు చేశారు. నన్ను తిట్టినందుకు కాదు.. మా వీర మహిళలను అసభ్యంగా ద్వారంపూడి అనుచరులు దాడి చేసినపుడు నాకు కోపం వచ్చింది. కచ్చితంగా ఈ ఎమ్మెల్యేను బలంగా ఎదుర్కోవాలని సంకల్పించాను.

క్రిమినల్స్ తో నిండిపోయిన వైసీపీ వల్ల ఆంధ్రప్రదేశ్ కు తీరని నష్టం కలుగుతుందని 2014 లోనే చెప్పాను. రౌడీయిజం, గుండాయిజం, దోపిడీ, లూటీ, కబ్జా, అవినీతిలకు మూలంగా మారిపోయిన ఈ ప్రభుత్వంలో నేరం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి అయినా ఎదురు తిరుగుతాం. వారిని ప్రశ్నిస్తాం. కులాల వారీగా యువతను విడదీస్తేనే వారికి అధికారం. అందుకే యువతలో ఐక్యత ఉండకుండా రకరకాల పన్నాగాలు పన్నుతారు. నేరం చేసిన వాడు ఏ కులమైతే మనకేంటీ..? తప్పు తప్పే కదా..? నిన్న బాపట్లలో 14 ఏళ్ల బాలుడు తన అక్కను వేధిస్తున్నాడని వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తిని నిలదీస్తే, ఆ వెంకటేశ్వరరెడ్డి ఆ బాలుడిని పెట్రోలు పోసి తగులబెట్టాడు. అప్పుడు కులం ఎందుకు గుర్తుకొస్తుంది..? తప్పు ఎవరు చేసినా ఒక్కటే. ఆ నేరం చేసిన వాడు మనకులం అనుకోలేం కదా..? నేరం చేసిన వాడు ఏ కులమైనా వదిలేది లేదు. రాష్ట్రంలో క్షేమం, భద్రత ఉండాలని బలంగా జనసేన పార్టీ కోరుకుంటుంది. యువతలో భయం పోవాలి. తప్పు చేసిన వారిని ఎదురించే ధైర్యం రావాలి. నేను మంగళగిరిలోనే ఇక అందుబాటులో ఉంటాను. మీ ప్రతి కష్టంలో తోడుగా నిలబడతాను. మీరు పోరాడే స్ఫూర్తిని అందిపుచ్చుకోండి.

సినిమా టిక్కెట్ల కోసం గంటల తరబడి క్యూ లో నిలబడే యువతరం పోలింగ్ బూత్ వద్ద నిలబడలేకపోతోంది. మన బతుకులను 5 ఏళ్ల పాటు ప్రభావితం చేసే నాయకులను ఎన్నుకోవడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు... వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాకినాడ ఎమ్మెల్యే బియ్యం అక్రమ రవాణా ద్వారా సంపాదించిన సొమ్ము అక్షరాలా రూ.15 వేలు కోట్లు. గోదావరి జిల్లాలకు అనధికార ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నాడు. కాకినాడలో అక్కడ ఇక్కడ అని కాదు.. కనిపించిన ప్రతి ఆస్తి, అగుపించిన ప్రతి భూమి ప్రజల నుంచి లాగేసుకుంటున్నాడు. కాకినాడ కేంద్రంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతటా ద్వారంపూడి అవినీతి సామ్రాజ్యం విస్తరించింది. ముఖ్యమంత్రి అండ చూసుకొని చెలరేగిపోతున్న ఈ ఎమ్మెల్యే వ్యవస్థలను చెప్పుచేతల్లోకి తీసుకొని అరాచకం సృష్టిస్తున్నాడు. కచ్చితంగా ప్రతి తప్పుకు ప్రజలకు సమాధానం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

## ఉచితాలు కాదు ఉపాధి మార్గం చూపించండి



న్యూస్ ( జనస్వరం ) : వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు వేరుశె'నగ చిక్కీలు ఇస్తున్నారు. ఎక్కడో తయారు చేసినవి ఇస్తుండటంతో అవి పాడైపోతున్నాయి. నాణ్యత ఉండటం లేదు. స్థానికంగా ఉండే స్వయం సహాయక మహిళ సంఘాలకు ఈ చిక్కీలు తయారు చేసే బాధ్యత అప్పగిస్తే బాగుంటుంది. ఎప్పటికప్పుడు తాజాగా ఉండటంతోపాటు అందాల్సిన పోషకాలు పిల్లలకు అందుతాయి. దీనిని వైసీపీ ప్రభుత్వం మరిచిపోయింద'ని మహిళలు తమ ఆలోచనను జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ తో పంచుకున్నారు. ఉచితాలు బదులు ఉపాధి కల్పించే మార్గాలు చూపిస్తే రాష్ట్రం అప్పులు పాలు కాదని చెప్పారు. పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఇంటర్, డిగ్రీ కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు ఆ భవనాలు కూలిపోతాయో తెలియక విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వారాహి విజయ యాత్రలో భాగంగా బుధవారం ముమ్మిడివరంలో జనసేన వీరమహిళలతో శ్రీ పవన్ కళ్యాణ్ సమావేశమయ్యాయి. మహిళలు క్షేత్రస్థాయిలో సమస్యలను శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు.

## వారాహి అమ్మవారి నవరాత్రులు - ఉపవాస దీక్షలో పవన్ కళ్యాణ్



జూన్ 19 నుంచి వారాహి అమ్మవారి నవరాత్రులు ప్రారంభమైన తరుణంలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఉపవాస దీక్ష ఆచరించనున్నారు. ఉపవాస దీక్షను నవరాత్రులు చివరి మూడు రోజులు ఆచరించాలని తొలుత భావించారు. అయితే మంగళవారం నుంచే దీక్షను ప్రారంభించనున్నారు. ఈ దీక్షను నవరాత్రుల అనంతరం కార్తీక మాసాంతం వరకు కొనసాగిస్తారు. వచ్చే నెల గురుపౌర్ణమి నాటినుంచి చాతుర్మాస దీక్ష కూడా ఎప్పటిలాగే ఆచరించనున్నారు. అందువల్ల ఈ ఉపవాస దీక్షను కార్తీక మాసాంతం వరకు కొనసాగించనున్నారు. దీక్షా కాలంలో పాలు, ఫలాలను మాత్రమే ఆహారంగా తీసుకుంటారు.లోక కల్యాణార్థం ఇటీవల మంగళగిరిలో మహాయాగం నిర్వహించిన నాటినుంచి ఆయన శాకాహారానికి మాత్రమే పరిమితమయ్యారు.

# జనచైతన్యంబెట్టిదనిన...!




‘ఏంటయ్యా సెక్రట్రీ... చెమటలు కక్కుతున్నావ్? ఏంటి సంగతులు?’

‘నెమ్మదిగా అడుగుతారేంటండి బాబూ? అవతల కొంపలారిపోతుంటేను...’

‘చూడు సెక్రట్రీ... ఈ కొంపలారిపోవడాలు, కొంపలంటుకుపోవడాలు మనకి ఆనవయ్యా. ఎందుకంటే, అంటించేదీ ఆర్పేదీ మనమే కద? ఆటికింత కంగారు పడిపోవడం దేనికి?’

‘అలాగా సార్. మరి తమరికి ఆనే విషయాలేంటో చెప్పండి, తెలుసుకుంటాను...’

‘ప్రజానీకం చైతన్యవంతులవుతున్నారను... ఉలిక్కి పడతాను. జనం నిజాలు తెలుసుకుంటున్నారను... బెంబేలు పడతాను. సామాన్యులు తెలివి మీరుతున్నారను... కంగారు పడతాను. ప్రజలు మేలుకుంటున్నారను... బేజారిపోతాను. అంతకు మించిన ఘోరాలు ఏముంటాయయ్యా? తతిమ్మావన్నీ మనం చేసేవేకద?’

‘అయ్యా... అయితే ఇప్పుడు ఉలిక్కిపడి, బెంబేలు పడి, కంగారు పడిపోయి, బేజారైపోయే పరిస్థితే వచ్చిందండి మరి. అందుకే ఆదరాబాదరా మీ దగ్గరకి ఉరుక్కుంటూ వచ్చాను. తమరేమో నిదానంగా వాకబు చేస్తున్నారు...’

‘అరె... అవునా? అదేంటి.. మొన్ననే కదయ్యా మన పరిపాలన గురించి నానా అబద్ధాలాడతా ప్రసంగించాను? నిన్ననే కదయ్యా మన పథకాలను ఊదరగొట్టి ఉపన్యాసం దంచాను? వెళ్లిన ప్రతి చోటా మన గొప్పలు చెప్పడం, ఎగస్పార్టీవోళ్లని ఎక్కడలేని తిట్లతో ఆడిపోసుకోడం చేస్తూనే ఉన్నాను కదయ్యా. ఇంతట్లోకి ఏమైందయ్యా?’

‘ఏమవుతుందండీ, ఆ సినిమాలాయన లేడండీ? సిసింద్రీ అండి బాబూ. సీమ టపాకాయ కూడానండి. ఆయన చైతన్య రథం ఎక్కేసి మీటింగులు పెట్టేస్తున్నాడండి. జనం విరగబడిపోతన్నారటండి. అడుగడుగునా బ్రహ్మరథం పట్టేస్తున్నారటండి. ఆయనేమో తమరు చేసే ఎదవపన్లన్నీ ఏకరవు పెట్టేస్తున్నాడండి. మీ పాలనలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, అవకతవకల గురించి అరటి పండు ఒలిచి నోట్లో పెట్టేస్తున్నట్టు వివరించేస్తున్నాడండి. ఇహ... జనం ఊగిపోతున్నారండి. ఒకటే ఈలలు, చప్పట్లటండి. మన ఇంటెలిజెన్స్ ఏజెంట్లు ఎప్పటికప్పుడు చెబుతుంటే గుండె గుబేలు మంటోందండి. ఆయ్...’

‘వార్నీ... అయితే యవ్వారం చాలా దూరం వచ్చిందన్నమాట. మరి మన పోలీసు కుక్కలేం చేస్తున్నట్టు?’

‘అయ్యా... ఎన్నికలు రాబోతున్నాయి కదండీ? పూర్వంలాగా మరీ ఆంక్షలు అవీ పెట్టేస్తే మొదటికే మోసం వస్తుందని గమ్మునున్నారండి. ఈలోగా తమరి ప్రచారం మత్తులో ప్రగతేదో జరిగింది కాబోసనుకుని కునికిపాట్లు పడుతున్న జనం మేలుకుని నిజానిజాలేంటో కానుకుంటున్నారండి. పరిస్థితి చూస్తే అలాగే కనిపిస్తోందండి మరి...’

‘మరైతే మన గూండాలేం చేస్తున్నారయ్యా?’

‘ఏం గూండాలండి బాబూ. ఆయన ఎక్కడ సభ పెట్టినా అక్కడ మన గూండాల చరిత్రంతా విప్పి చెప్పేస్తున్నాడండి. మన ఎమ్మెల్యేలు, ఎంపీల తాతల కాలం నాటి అకృత్యాలను కూడా బయటపెట్టేస్తున్నాడండి. మనోళ్లు ఎక్కడెక్కడ ఎలా జనం నోళ్లు కొట్టి లక్షల కోట్లు దండుకుంటున్నారో లెక్కలతో సహా సినిమా చూపించేస్తున్నాడండి. రేషన్ బియ్యం మాఫియా లోతెంత, ఇసుక మాఫియా ఎత్తెంత, గంజాయి మాఫియా వెడల్పెంత, గనుల మాఫియా పొడవెంత, మద్యం మాఫియా వైశాల్యమెంత, డ్రగ్స్ మాఫియా ఘనపరిమాణమెంత, మట్టి మాఫియా గుట్టెంత, ముడుపుల యవ్వారం చుట్టుకొలతెంత... ఎక్కడికక్కడ వెల్లడించేస్తున్నాడండి బాబూ...’

‘పర్లేదయ్యా గాబరా పడకు. మాఫియా, అవినీతి గురించి ఎంత చెప్పినా జనానికి ఎక్కదయ్యా. ఏ రోజుకారోజు కాయకష్టం చేసుకుంటా, కాస్తో కూస్తో సంపాదించుకుంటా, పెళ్లాం బిడ్డల్ని చూసుకుంటా బతుకులీడుస్తున్న సామాన్యులకి ఎవడో ఎక్కడో ఏదో దోచుకుంటున్నాడంటే పట్టదయ్యా. అందుకేగా మనం ఏవేవో పథకాల పేరు చెప్పి ఆళ్లక్కూడా కాసిని ఎంగిలి మెతుకులు విదిలిస్తున్నదీ?’

‘అయ్యా... తమరు వాటి మీద ఎసరు పెట్టుకుని కూర్చుంటే చెల్లేలా లేదండి. పథకాల ద్వారా వేసేదెంతో అంతకు వంద రెట్లు సొమ్ములు దొడ్డిదారిన తమరు ఆళ్ల దగ్గర్నుంచి ఎలా గుంజుకుంటున్నారో, జెల్లకొట్టి మరీ లాక్కుంటున్నారో, ముందు జేబులో పది రూపాయలు పెడుతూనే, వెనక నుంచి పర్సు ఎలా కొట్టేస్తున్నారో కూడా ఆయన రథం మీద నుంచి చులాగ్గా చెప్పేస్తున్నాడండి. మరి తమరి హయాంలో కరెంటు ఛార్జీలు ఎన్ని సార్లు పెంచారో, బస్సు టికెట్ ధరల్ని ఎలా ఎగసనదోసారో, అడ్డమైన చెత్త పన్నులు ఎలా విధిస్తున్నారో, నిత్యావసర సరుకుల ధరలు ఎంతలా పెంపు చేశారో, ఇల్లు కట్టుకునే ఇసుక కూడా దొరక్కుండా ఎలా చేశారో, మద్యం రేట్లు ఎలా పెంచేశారో, పెట్రోలుపై సెస్సులు అవీ ఎలా దండుకుంటున్నారో, ఎందులోంచి ఏం చేస్తామంటూ ఎలా లాక్కుంటున్నారో, అలా గుంజుకున్న సొమ్ముతో చేస్తామన్నది చేయకుండా ఎలా లెక్కా జమా లేకుండా అడ్డగోలుగా దోచుకుంటున్నారో విడమర్చి మరీ వివరించేస్తున్నాడండి. తమరు పథకాల ద్వారా వేసేదంతా కలిపినా ఏడాది పాటు కరెంటు బిల్లులకి కూడా సరిపోదని నిగ్గదీసే నిజానిజాలు వెల్లడించేస్తున్నాడండి. అంచేత తమరు జాగ్రత్త పడాలండి మరి...’

‘ఈమాత్రం దానికే హడావుడెందుకయ్యా. వెర్రిజనమేమన్నా లెక్కలడగ్గలా? మనమేమన్నాచూపిస్తామా? విషయం అంతదాకా వస్తే మన అనుచరులు, నేరగాళ్లు, దుండగుల సైన్యం ఉంది కదయ్యా. వాళ్లని ఉస్కో అంటే సరి...’

‘అయ్యా... అక్కడ జరుగుతున్న చైతన్యం తెలియక తమరిలా నింపాదిగా ఉన్నారండి. తనని చంపడానికి కూడా కుట్రలు జరుగుతున్నాయని ఆయన పసిగట్టేశాడండి బాబూ. దాన్ని కూడా జనానికి చెప్పేస్తున్నాడండి. మరి తమరి జమానాలో నేరాలు, ఘోరాలు ఇన్నీ అన్నీనా చెప్పండి? ఓ పక్క మహిళలపై దౌర్జన్యాల్లో మనం జాతీయస్థాయిలోనే పేరు పడ్డామాండీ? మరో పక్క మన పార్టీవోళ్లంతా ఎక్కడికక్కడ రెచ్చిపోయి కబ్జాలు, దారుణాలు చక్కబెడుతున్నారాండీ? పేదోళ్లకిచ్చిన అసైన్డ్ భూముల్ని కూడా ఆక్రమించేసుకుని తవ్వేసుకుంటున్నారాండీ? అదేంటని అడిగిన వాళ్ల మీద ఎదురు కేసులు పెడుతున్నారాండీ? పోలీసులకి చెప్పుకున్నా దిక్కులేని విధంగా నేర సామ్రాజ్యాన్ని విస్తరించారాండీ? మొత్తానికి హోల్‌సేల్‌గా హోలాంధ్రా అంతా నేరాంధ్రాగా ఎలా మారిపోయిందో కూడా ఆయన నూరిపోసేస్తున్నాడండి. లా అండ్ ఆర్డర్ అంతా ఎలా మీ అండ్ మీ గ్యాంగ్ ఆర్డర్‌గా మారిపోయిందో ఎంచక్కగా బోధపరుస్తున్నాడండి. అవతల ఆయన మాటలు తూటాల్లా పేలుతుంటే, ఆయన ఆవేశం ఆయుధంగా రూపుదిద్దుకుంటుంటే, ఆయన నిజాయితీ నిజాల నిగ్గు తీస్తుంటే, ఆయన చైతన్యం జనంలోకి ప్రవహిస్తుంటే, ఆయన ఉపన్యాసాలు జనం మత్తు వదిలిస్తుంటే... మీరు మాత్రం మీ ముతక రాజకీయ, చచ్చు పుచ్చు తెలివితేటలతో ధీమాగా ఎలా ఉండగలుగుతున్నారండి బాబూ? ముందు మీరు మీ అధికార మైకంలోంచి బయటకి రండి బాబూ.. మీరిలా ఊరుకుంటే అది కూడా ఊడేట్టుంది మరి’

## ఎడిటోరియల్

‘హ...హ...హ్హా సెక్రట్రీ... నిన్ను, నీ కంగారునీ నేనర్థం చేసుకోగలనయ్యా. కానీ నువ్వే నా నిజ స్వరూపాన్ని గ్రహించలేకపోతున్నావు. నేనేమన్నా వెర్రిబాగులోడిననుకుంటున్నావా? అధికార పీఠంపై అడ్డంగా బాసింపట్టు వేసుకుని కూర్చున్నవాడిని. అడ్డగోలుగా వ్యవస్థల్ని గుప్పెట్లో పెట్టుకుని తోలుబొమ్మలాట ఆడిస్తున్న వాడిని. ఇంత చేసినోడిని ఎన్నికల్లో కకావికలు చేయకుండా వదుల్తానా? ఇంటికో గూఢచారిలాగా మన ప్రైవేటు సైన్యాన్ని సిద్ధం చేయలేదంటావా? ఆళ్లని ప్రజాధనంతోనే పెంచి పోషించలేదంటావా? ఆళ్ల సాయంతో ఎవరెవరు మనకి అనుకూలంగా ఉన్నారో, ఎవరెవరు ఎగస్పార్టీ వైపు చేస్తున్నారో గ్రహించలేననుకున్నావా? ఓటర్ల జాబితా సవరణ పేరు చెప్పి లక్షలాది ఓట్లను గల్లంతు చేయలేదనుకుంటున్నావా? కొత్త జాబితాలో దొంగ ఓటర్లను చొప్పించలేదంటావా? మన మాటలకి తలూపని ప్రతి వాడినీ ఎలాగోలా వేధించలేననుకుంటున్నావా? మనమేంటో, మనకి ఎదురు తిరిగితే ఏమవుతుందో ఈ పాటికి జనానికి అర్థం కాలేదనుకుంటున్నావా? ఎన్నికల్లో ఓటుకి నోటు చూపించి వెర్రి జనాన్ని ఊరించలేననుకుంటున్నావా? మందు ప్యాకెట్ చూపించి చేపకి ఎరవేసినట్టు ఆకర్షించలేననుకుంటున్నావా? పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకుని ఎన్నికల అధికారులను పక్కన కూర్చోబెట్టి మనోళ్ల చేత మనకే ఓట్లు వేయించి రిగ్గింగ్ చేయించలేనుకుంటున్నావా? అవసరమైతే ఓటింగ్ యంత్రాలనే ఏమార్చలేననుకుంటున్నావా? ఎలాగోలా చెలరేగిపోయి తిరిగి నేనే అధికారంలోకి రాలేననుకుంటున్నావా? అమాయకుడా... కాబట్టి ఊరికే బెంబేలు పడకుండా నిబ్బరంగా ఉండు. తెలిసిందా?’

‘అయ్యా... మీ నీచ, నికృష్ట, అధికార దురంహంకార, దారుణ, దౌర్జన్య, దుండగ, దుర్జన, దురిత, దుష్ట విధానాలు తెలియని వాడిని కాననుకోండి. కానీ జన చైతన్యాన్ని మాత్రం తక్కువగా అంచనా వేయకండి. అది కానీ జాగృతమైతే కార్చిచ్చు అడవుల్ని కాల్చేసినట్టు, సునామీ తీరాల్ని ముంచెత్తినట్టు, భీకర తుపాను వేళ్లూనుకున్న చెట్లను సైతం పెకలించినట్టు, భయంకర సుడిగాలి సర్వాన్నీఊడ్చేసినట్టు, చలి చీమల శక్తి మహా సర్పాన్ని కూడా మట్టుబెట్టినట్టు... మీ అధికార అతివిశ్వాసాన్ని ఎండుటాకులా ఎగరగొట్టవచ్చు. మీ సెక్రటరీగా మీకు నేనిచ్చే ఆఖరి సలహా ఇదే. ఇక వస్తా’

- జనసేన అస్త్ర

# చేనేత కార్మికులను ఆదుకోండి : చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం ( జనస్వరం )** : ధర్మవరంలో చేనేత వృత్తిని నమ్ముకుని వందల సంఖ్యలో చేనేత కార్మికులు జీవిస్తున్నారని, ప్రస్తుతం వవర్ లూమ్స్ రావడం వల్ల చేనేత పరిశ్రమ కుంటుపడడంతో మా జీవన ప్రమాణం ప్రశ్నార్థకమై అయిందని, చేనేత పరిశ్రమను రక్షిస్తూ, చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వగృహములో ఆదివారం చేనేత కార్మికులు శ్రీనివాసులు, లోకేష్ కృష్ణప్ప, వెంకటనారాయణ లతోపాటు దాదావు 40 మంది చేనేత కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం చేనేత కార్మికులు తాము పడుతున్న కష్టాలను వివరంగా చిలకం మధుసూదన్ రెడ్డికి తెలియజేశారు. ముడి సరుకులు విపరీతంగా పెరిగిపోయాయని, గత ఆరు నెలల నుండి పనిచేయడానికి పని లేదని, అరకొర చేసిన దానికి కూడా కూలి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, పవర్ లూమ్స్ లో తయారయ్యే చీరలు హ్యాండ్లూమ్. పేరు చెప్పి అమ్మకాలు జోరుగా జరగడంతో మా ఉపాధి కోల్పోతున్నామని, తాము అప్పుల పాలవుతున్నామని, మాకు ఆత్మహత్యలే శరణ్యమని బాధను వ్యక్తం చేశారు. చేనేత రిజర్వేషన్ చట్టంలో పవర్లూమ్స్, యజమానులు ఉల్లంఘించి, చట్టాన్ని అతిక్రమించి, విచ్చలవిడిగా పవర్లూమ్స్ ఏర్పాటు చేసుకొని, పట్టు చీరలు తయారు చేయడం ఎంతవరకు న్యాయమని వారు అడిగారు. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకున్న పాపాన పోలేదని వారు వాపోయారు. తదుపరి చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలను మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లి, చేనేత పరిశ్రమను కాపాడుకునేలా పోరాటాలు చేసి, పరిష్కరించడం



జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని, చేనేత సమస్యలు అన్ని తీర్చడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.

# జగనన్న కాలనీ మీద దోపిడి చేస్తున్న దగా ప్రభుత్వం

**ఏలూరు ( జనస్వరం ) :** నియోజకవర్గంలోని 14వ డివిజన్ పోనంగి గ్రామంలో ప్రభుత్వం ఇస్తున్న జగనన్న ఇళ్ళకాలని నీ ఈరోజు రెడ్డి అప్పలనాయుడు గారు టౌన్ నాయకులు, వీర మహిళ లతో కలిసి సందర్శించారు.. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఇది పేద ప్రజలకు ఇస్తున్న వైయస్సార్ పార్టీ సంబంధించిన ఎమ్మెల్యే వాళ్లే ఈ రాష్ట్రంలో ఉన్న జిల్లా కాంట్రాక్టర్లను తీసుకొచ్చి నిర్వహిస్తున్నారు కోనంగి గ్రామంలో ఉన్న 100 ఎకరాల చెరువులోని నల్ల మట్టిని తీసుకొచ్చి ఒక అడుగు బేస్మెంట్ పైన అడుగున్నర రాయితో కడుతున్నారు.. అది ధర్మకోల్ కంటే స్మూత్ గా ఉంది.. పట్టుకుంటే పార్టులుగా విడిపోయేలా ఉంది.. నాణ్యతలేని సిమెంటుతో పేద వాళ్ళ ఇంటిని నిర్మిస్తున్నారు.. ఇచ్చిందే సెంటు ఇల్లు అది బాత్రూం అంతా.. రోడ్డు కన్నా ఇంటి బేస్మెంట్ కిందకు ఉంది.. ఈ చెరువులోని మట్టి తీసుకురావద్దని కలెక్టర్ గారు చెప్పినప్పటికీ కూడా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా లోకల్ గా ఉన్న ఎమ్మెల్యే చెరువులోని మట్టిని తీసుకొచ్చి బేస్మెంట్లు పూడుస్తున్నారు.. చెదలు పట్టి ఇదంతా పాడైపోయే పరిస్థితి.. ఇంటి పిల్లర్లకు స్లాబ్ కు కనీసం 12 ఎం ఎం ఐరన్ వాడాలి.. కానీ 10 ఎంఎం వాడుతున్నారు.. కిందకి చూస్తే 8 ఎం ఎం తోనే పని కానిస్తున్నారు.. ప్రభుత్వానికి పేద ప్రజలు అంటే ఎందుకు ఇంత వివక్ష.. పేరుకు మాత్రమే ఇల్లు ఇచ్చారు.. బలవంతంగా డ్వాక్రా మహిళల నుండి 30000 లాక్కొని వారే కాంట్రాక్టర్లకు ఇచ్చి కేంద్రం నుండి వచ్చే 1,8000 నిధులతో సరిపెట్టుకోండి.. మీ జీవితాలు దేహి అని చేయి చాచే స్థాయిలో ఉండండి.. పేద ప్రజలు మెరుగైన జీవితం అనుభవించకూడదు అనే ఆలోచనతో ఉంది ఈ ప్రభుత్వం.. పేదవారి పక్షాన ఎందుకంత వివక్ష చూపుతున్నారు.. ఇసుకలో సిమెంట్ లో నాణ్యత లేదు.. అన్ని రకాలుగా పేద ప్రజలను వంచిస్తున్నారు.. పేదవాళ్ల డబ్బుతో పేదవాళ్ళకి ఇచ్చే ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం ఏదైతే ఉన్నాయో గతంలో ఎస్సీ, ఎస్టీలను ఊరికి దూరంగా వెలివేసామని చెప్పేవారు.. ఈరోజున టౌన్ లో ఉన్న పేద మధ్య తరగతి వర్గాల అందర్నీ గ్రేడ్ చేసి వాళ్లు ఊరికి ఎనిమిది పది కిలోమీటర్లు దూరంలో ఇళ్ళను వాళ్ళకు ఇచ్చి తస్మాత్ జాగ్రత్త.. లోటట్టు ప్రాంతాల్లోనే నిర్మాణం చేసి అందులో కమిషన్లు కొట్టే పరిస్థితిని చూస్తున్నామని తీవ్ర ఆరోపణలు చేశారు.. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ తనిఖీ చేస్తే అన్ని



బయటకు వస్తుంది కానీ ఏ ఒక్క అధికారి మాట్లాడకుండా ప్రజా గొంతుకని నొక్కి బానిసలుగా మార్చేస్తున్నారు.. దీర్ఘకాలంగా సంసారం సాగించే పేద ప్రజలు వారి జీవితం కడతేరే వరకు కూడా ఈ ఇంట్లో ఉండవలసిన పరిస్థితి.. ఆ పరిస్థితుల్లో ఇలాంటి నాణ్యతలేని ఇళ్లను కట్టి ఊరికే భూతద్దంలో చూపించి ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందే తప్ప పేద ప్రజలకు మేలు జరగడం లేదని అన్నారు.. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల నాని గారికి విజ్ఞప్తి చేస్తున్నాం ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం.. అయ్యా మీరు ఇంట్లో కునకటం కాదు.. ఒకసారి వచ్చి ఇక్కడా ఏ రకంగా కన్స్ట్రక్షన్లు జరుగుతున్నాయో చూస్తే మీ కమిషన్లు కూడా పెంచుతారు.. ఆ రకంగా అయినా మీరు వచ్చి పేద వాళ్ళ జీవితాలు ఏ విధంగా అభివృద్ధి జరిగిందో మీరు ఎంత నాణ్యమైన కన్స్ట్రక్షన్లు చేయించారో మీరు వాళ్ళకు ఎంత అన్యాయం చేశారో మీ వల్ల ఎంత ప్రజలు నష్టపోతున్నారో మీకు తెలుస్తుంది.. ఒకసారి పరిశీలన చేయాలని జనసేన పార్టీ నుండి ఈ విధంగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. .ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, కుర్మా సరళ, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, 1 టౌన్ మహిళ ప్రెసిడెంట్ కోలా సుజాత, 2 టౌన్ మహిళ సెక్రటరీ తుమ్మపాల ఉమాదుర్గ,ప్రమీల రాణి, గిడుతూరి పద్మ, దుర్గా బీబీ, నాయకులు బోండా రాము నాయుడు, వీరంకి పండు,రెడ్డి గౌరీ శంకర్, పసుపులేటి దినేష్, బుద్ధా నాగేశ్వరరావు,బాలు,నాని,హరీష్, పొన్నూరు రాము తదితరులు పాల్గొన్నారు..

# ముద్రగడ పద్మనాభం చేసిన అవగాహన లేని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా




**కాకినాడ ( జనస్వరం ) :** ద్వారంపూడి చంద్రశేఖర్ 'రెడ్డి' మీద విమర్శలు చేస్తే పవన్ కళ్యాణ్ గారిని వీధి రౌడీలా మాట్లాడుతున్నావని ఉద్భోదించిన ముద్రగడ పద్మనాభం, ఇదే రెడ్డి పవన్ కళ్యాణ్ గారిని నోటికొచ్చినట్లు బూతులు తిట్టినప్పుడు ఏం చేస్తున్నారని అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన 4 సంవత్సరాలనుండి నాజాతి నాజాతి అని అనునిత్యం అనే మీరు కాపు కార్పొరేషన్ ద్వారా నేటి వైసీపీ ప్రభుత్వం ఇస్తానన్న సంవత్సరానికి పది వేలకోట్ల రూపాయల ప్రత్యేక నిధులగురించి మీరు ఎందుకు పోరాడలేదు. ఇప్పుడు ఇప్పటివరకు ఏ దొడ్లో ఉన్నావు ఏ సావిట్లో గడ్డి తింటున్నారు పక్కింట్లో గడ్డ పెరుగు కోసం ఇంటివారిని నిందించే ముద్రగడ సారు ఒకసారి ఆలోచించండి. ఇది అమాయక పాతతరం కాదు తరాతరాలుగా అణచివేతకు గురి అవుతూ ఉన్న కాపు సామజిక వర్గంలో అత్యధికంగా ఉన్న సామాన్య మధ్యతరగతి ప్రజలను అనేక కారణాలతో విచ్చిన్నం చేస్తూ మీలాంటి కొంత మంది వ్యక్తిగత ప్రయోజనాలకోసం వాడుకుని మీలాంటి వారు చేస్తున్న కుటిల రాజకీయ క్రీడాలో నష్టపోతూనె ఉన్నారు. నేటి యువత విద్యావంతులుగా మారుతూ ఆలోచన, పరివార్తన కలిగిన "చైతన్య నవతరం" నేటి పరిస్థితులను గమనిస్తూ అవగాహనతో ఉన్నది మీలాంటి సంఘ ఉద్దారకులుగా ఉంటూ స్వప్రయోజనాల పరమావదిగా నాటకాలు ఆడే మీలాంటి కపటి ప్రేమికుల కాలం చెల్లింది మీ లాంటి వారికి ఖచ్చితంగా బుద్ది చెప్తామన్నారు.






# వైసీపీ పాలన నుండి విముక్తి కోసం పవన్ కళ్యాణ్ పోరాటం

మదనపల్లి ( జనస్వరం ) : రాష్ట్రంలో మూడేళ్ల కాలంతో కేంద్ర ప్రభుత్వ గణాంకాలు ప్రకారం 29 వేల మందికి పైగా మహిళా మిస్సింగ్ కేసులు నమోదు కావడం జరిగిందని, దీంతో రాష్ట్రంలో మహిళలకు భద్రత కొరవడిందని జనసేన నాయకులు మై పోర్స్ మహేష్ ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైఫోర్స్ మహేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో వీర మహిళలు మల్లిక, సునీత, జనసైనికులు సందీప్, శ్రీనాథ్, రమణ, బాషా, షమి, దేవా, అసిఫ్ రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించడం కోసమే జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ద్వారా పోరాటం మొదలు పెట్టారని వివరించారు. రాష్ట్రంలో వైసీపీ పోవాలని జనసేని పవన్ కళ్యాణ్ బలంగా పనిచేస్తున్నారని, పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయడం కోసం ప్రజలు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. వైకాపా ఎమ్మెల్యేలు గడప గడప కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేదిస్తున్నారని, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ వారహి యాత్ర చేపట్టగానే అధికార పార్టీ మంత్రులు, శాసనసభ్యులు ఎదురు దాడికి దిగుతూ, విమర్శలు చేస్తుండటంపై నిప్పులు చెరిగారు. ఇందుకు తగిన సమయంలో ప్రజలే గుణపాటం చెబుతారని హెచ్చరించారు. గడిచిన 14 సంవత్సరాల నుండి ప్రజల సమస్యలుపై జనసేనాని పవన్ కళ్యాణ్ పోరాటం చేస్తున్నారని అన్నారు. తన రాజకీయ



ప్రయాణంలో తాను సిఎం పదవి చేపట్టడానికి ఎప్పుడో సిద్ధమని పవన్ కళ్యాణ్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వైకాపా ముఖ్యమంత్రి తన సొంత కుటుంబానికి న్యాయం చేయలేక పోయారని ఇక రాష్ట్రానికి ఏమి న్యాయం చేస్తారని ఏద్దేవా చేశారు. జనసేన పార్టీ వీర మహిళ సునీత మాట్లాడుతూ జనసేన పార్టీలో మహిళలకు గౌరవం వుందని, జనసేన పార్టీ వీర మహిళ అయినందుకు గర్వంగా వుందన్నారు. పవర్ స్టార్, సిఎం, సిఎం అని కేకలు వేయడం ఆపి పార్టీ బలోపేతం కోసం పని. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించే వారు నోరు అదుపులోకి పెట్టుకుంటే మంచిదని జనసేన వీర మహిళ మల్లిక హెచ్చరించారు. మీకు ప్రజలు గేటు పాస్ ఇచ్చి సాగనంపడానికి సిద్ధంగా వున్నారని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ టీచర్ లేని వైనం

**విజయనగరం ( జనస్వరం ) :** శాంతినగర్ లో గల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ టీచర్ లేని కారణంగా జనసేన నాయకులు హుస్సేన్ ఖాన్ మరియు చక్రవర్తి కార్పొరేటర్ అభ్యర్థి వంక నర్సింగరావు పాఠశాలను సందర్శించారు. స్కూల్ ప్రిన్సిపాల్, స్థానిక కార్పొరేటర్, సచివాలయం సిబ్బందితో మాట్లాడి వెంటనే ఉర్దూ టీచర్ ను భర్తీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన అంటూ ఆర్భాతాలు చేస్తుంటారు. కానీ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ టీచర్ లేకపోవడం దౌర్భాగ్యమని అన్నారు. ఒక వారంలోపు టీచర్ ను నియమించాలని లేదంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలియజేశారు.



# ముద్రగడ పద్మనాభంకు ఘాటుగా రిప్లయ్ ఇచ్చిన జనసైనికుడు




ముద్రగడ గారికి నమస్కారం అండి....

ముందుగా ఒక పార్టీ అధినేతగా పవన్ కళ్యాణ్ గారి మాటలు మీకు నచ్చక రాసిన లేఖ ప్రారంభంలో ప్రముఖ సినీనటులు అని ఎందుకు రాశారు అండి? కేవలం సినిమాలకు పరిమితం చేద్దామని మీ ఉద్దేశ్యమా అండి? 2019 ఎన్నికల్లో 9వ షెడ్యూల్ సవరణ ద్వారా కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని జనసేన హామీ ఇస్తే ఎందుకు మీరు మద్దతు తెలపలేదండి? కాపు రిజర్వేషన్ నా చేతులో లేదు అని చెప్పినా సరే ఎందుకు జగన్ రెడ్డి పల్లకి మోసారండి? రాచరిక మనస్త ఉన్న జగన్ రెడ్డి కి బొత్సా, పిల్లి బోస్ లాంటి వారికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వమని ఎలా అడిగారండీ? ఇన్నేళ్ల అనుభవంలో ఈ మాత్రం అర్థం చేసుకోలేకపోవడం భాద కలిగించింది అండి. తండ్రి శవం దగ్గర ముఖ్యమంత్రిని చేయమని సంతకాలు సేకరించిన వ్యక్తిని ఎలా అడిగారండి? పవన్ కళ్యాణ్ గారి మాటలు నచ్చడం లేదు అన్నారండి, మరి ద్వారంపూడి మాట్లాడిన "లంజ" మాటలు కమ్మగా ఉన్నాయా అండి? వాళ్ళు తిడితే పడమంటారా అండి? మీకు మంత్రి పదవి వచ్చేలా చేసారనో, మీ ఇంటి శుభ కార్యాలకు వచ్చినంత మాత్రాన మహానుభావుడు అయిపోరండి, రౌడీ ఎప్పటికీ రౌడీ అనే అంటారు అండి. మీటింగులకు లారీలు, వాల్ పోస్టర్లకు డబ్బులు ఇచ్చారని ప్రజల నోట్లో మట్టికొడతా అంటే చూస్తూ ఉండలేం కదండీ. ఎందుకండి ఎప్పుడు కాపులు ఏకమైనప్పుడు YCP కి నష్టం జరిగేప్పుడు వచ్చి లేఖలు రాస్తారండి. స్వర్గీయ వంగవీటి రంగా గారిని చంపించారు అని చెప్పే అదే తెలుగుదేశం పార్టీతో మీరు ఎందుకు కాపురం చేసారండి. 2004 లో కూడా ఎంపి గా టిడిపి లో ఉంది పోటీ చేశారు కదండీ. కానీ జనసేన పొత్తు పెట్టుకోవాలనుకుంటే మాత్రం కాపులకు అన్యాయం చేసినట్లు ఉద్దేశం కదండీ? మరో ముఖ్యమైన విషయం కొంతమంది కాపు నాయకులు వాళ్ళ స్వార్ధయానికి పనిచేస్తున్నారు అనగానే, మీ పేరు చెప్పకపోయినా ఎందుకండి మీరు భుజాలు తడుముకుంటున్నారండి? ఇంకో విషయం అండి, పవన్ కళ్యాణ్ గారు ఒక్క కులానికి మాత్రమే కాదండీ అన్ని కులాలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తున్నారండి, వంగవీటి రంగా గారు కూడా న్నీ వర్గాల కోసం పనిచేసిన వ్యక్తి అండి, కానీ కొంతమంది మీలాంటి వారు ఆయనను కాపులకు పరిమితం చేసారండి. ఈసారి అలా జరగదు అండి. ఇంతకు మించి చెప్పడానికి ఏమి లేదండీ. మరోసారి మరో లేఖతో రాకుండా మీ కాపు నాయకుడిగా మీ పెద్దరికం నిలబెట్టుకోవాలంది. నమస్కారమండి, ఉంటాను అండి.

– శ్రీరామ్ ( జనసైనికుడు )

# నియోజకవర్గ ప్రజల కోసం రెండు అంబులెన్సులను ఏర్పాటు చేసిన రాయపరెడ్డి కృష్ణ



**మాడుగుల ( జనస్వరం )** : జనసేన నాయకులు రాయప రెడ్డి కృష్ణ గారు మాడుగుల నియోజకవర్గ ప్రజలకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ కొరకు రెండు అంబులెన్స్ ని ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్సులను తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరుగుతున్న వారాహి యాత్ర వద్ద జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. రాయపరెడ్డి కృష్ణ గారు మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో సమయానికి అంబులెన్స్ అందుబాటులో లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారని సమయానికి అంబులెన్స్ రాక ఒకరిద్దరు ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు చూసిన తర్వాత ఎంతో మానసిక వేదనకు గుర్రై అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజాసేవే ముఖ్యమన్న పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు అనుగుణంగా నియోజకవర్గ ప్రజలకి ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అంతేకాకుండా రాబోవు జనసేన ప్రభుత్వంలోనూ మాడుగుల నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భీముని నియోజకవర్గ ఇన్చార్జ్ పంచకర్ల సందీప్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, వారాహి యాత్ర కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు భోగిల శ్రీనివాస పట్నాయక్ పాల్గొన్నారు.

# చిన్నపాటి వర్షాలకు మునిగిన జగనన్న ఇళ్ల స్థలాలు లేఅవుట్



**సర్వేపల్లి ( జనస్వరం )** : జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా పూడిపర్తి గ్రామంలో వేసిన జగనన్న ఇళ్ల స్థలాలు లేఅవుట్ చిన్నపాటి వర్షాలకు మునకకు గురి కావడంతో పరిశీలించి అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేయడం జరిగింది. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ జగనన్న లేఔట్ లు నామమాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది పూడిపర్తిలో పేదలకు ఇచ్చే ఏళ్ల స్థలాల పరిస్థితి ఎలాగ ఉందో చూడండి. రొయ్యలగుంటను తలపించే విధంగా ఉంది. ఇక్కడ పరిస్థితి చూస్తే వెంకటాచలం మండలంలో కోట్ల రూపాయల విలువచేసి గ్రావెల్ మాత్రం పేదల ఇళ్ల స్థలాలకి అని చెప్పి పరిమిషన్ తీసుకునేది ఇక్కడ చూస్తే కనీసం ఒక టిప్పర్ మట్టితోలని పరిస్థితి. మీరు గమనిస్తున్నటువంటి నీళ్లతో నిండిపోయిన ఇళ్ల స్థలాలన్ని కూడా జగనన్న లేఔట్ లో పేదలకి ఇచ్చిన ఇళ్ల స్థలాల హద్దులు పూర్తిగా వర్షాకాలం రాకముందే నీళ్లలో ఉండాయి. అంటే వర్షాలు వస్తే ఎంత లోతు నీళ్లతో ఈ ప్లాట్లు నిండిపోతాయో ఒకసారి అందరూ ఆలోచించాలి. మోసపూరితమైన అంశాలతో మసిబుసి మారేడు కాయ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల నుంచి కూడా కలబొల్లి మాటలతో పరిపాలన కొనసాగిస్తుంది. సర్వేపల్లి నియోజకవర్గనికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గారు మరి ఆయన సర్వేపల్లి నియోజకవర్గం కనీసం మట్టి కూడ తోలిన పరిస్థితులు కూడా లేవు. కనీస వసతులు కూడా లేనీ విధంగా ప్లాట్లు ఉన్నాయి. ప్రజలు ప్రజలందరూ గమనించండి ఒక్కసారి ఆలోచించండి రాబోయే ఎన్నికలలో మీరు ఓటు వేసే ముందు వాళ్ళు ఇచ్చే 500 కి ఆశ పడి మోసపోవద్దు. జనసేన పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తుంది ప్రజలే పాలకులవుతారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఖాజా, రహీం, శ్రీహరి, మల్లి, సంజు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న అమ్మాయికి ఆర్థికసాయం అందించిన కాంతిశ్రీ



**ఎచ్చర్ల ( జనస్వరం )** : అల్లివలస గ్రామంలో గుంటు జానీ, ఎర్రమ్మ దంపతుల చెందిన కుమార్తెకు చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ పరామర్శించారు. అలాగే వారికి ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బస్వ గోవింద్ రెడ్డి, వడ్డాది శ్రీనివాసరావు, గొర్ల సూర్య, బలరాం, కాకర్ల బాబాజీ, లక్ష్మీనాయుడు, ఎర్రయ్య, గణ జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.

# మృతి చెందిన గున్నమ్మ కుటుంబానికి ఆర్థికసాయం చేసిన కందుల నాగరాజు



**విశాఖపట్నం ( జనస్వరం )** : దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డులో మృతి చెందిన గున్నమ్మ కుటుంబానికి జనసేన దక్షిణ నియోజకవర్గం నాయకులు, 32వ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అంతిమ సంస్కారం నిమిత్తమై ఆర్థిక సహాయం అందజేశారు. చనిపోయిన విషయం తెలుసుకున్న వెంటనే డాక్టర్ కందుల నాగరాజు స్పందించారు. ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యతని చెప్పారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తను అందుబాటులో ఉంటానని తెలిపారు. మంచి పనులకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఎటువంటి స్వలాభ పేక్ష లేకుండా సాయం చేయడం మాత్రమే తనకు తెలుసని చెప్పారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు జనసేన సీనియర్ నాయకులు రఘు, త్రినాధ్, గాజుల శ్రీను, పవన్, మంగ బద్రీనాథ్, కేదార్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కంచేరు గ్రామంలో ఇంటి ఇంటికి జనసేన

**నెల్లిమర్ల ( జనస్వరం )** : భోగాపురం మండలంలోని రెడ్డి కంచేరు గ్రామంలో మన ప్రియతమ నాయకురాలు అయిన శ్రీమతి లోకం మాధవి గారి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి కు వెళ్లి స్థానికం గా ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల జనసేన కోఆర్డినేటర్ పల్లా రాంబాబు, సిరుగుడి వెంకటేష్, సీరపు శివాజీ, బైరెడ్డి సురేష్, వాసుపల్లి రాము, సీరపు కాము నాయుడు మరియు రెడ్డి కంచేరు గ్రామ జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్థానిక ఎమ్మెల్యే పై విరుచుకు పడ్డ జనసేన ఇంచార్జి Dr యుగంధర్ పొన్న



**కార్వేటినగరం ( జనస్వరం )** : మండల కేంద్రంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి ఒక దళారి, ఒక బ్రోకర్ అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ కి ఎంత ప్యాకేజీ తీసి ఇచ్చావు? నువ్వు ఎంత పుచ్చుకున్నావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఒక నైపుణ్య భవనము, ఒకే కౌశల్యం మీద అసాధారణ ఏకాగ్రత, తన యావదాస్తిని తృణప్రాయంగా ప్రజల కోసం ఖర్చు పెట్టడానికి వచ్చిన మహానుభావుడు, ఆపద్బాంధవుడని అభివర్ణించారు. అసమర్థత, అనాలోచిత నిర్ణయాల వల్ల ఈరోజు ఈ రాష్ట్రంలో మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారికోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడం కోసం ఒక్కో కుటుంబానికి ఒక లక్ష చొప్పున ఆదుకున్న మహానుభావుడు పవన్ కళ్యాణ్. కార్వేటినగరం మండల కేంద్రంలో కాశీ తోట వీధిలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఇంటి నిర్మాణ మంజూరు పత్రం ఇవ్వలేని అసమర్థ రాజకీయ నాయకుడు నారాయణస్వామి అని, కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపలేని అసమర్థ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అని, వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపలేని అసమర్థ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అని ఎద్దేవా చేసారు. కార్వేటి నగరం నుండి పచ్చికాపల్లం వరకు రోడ్డు వెడల్పు చేయలేని అసమర్థుడు నారాయణస్వామి అని, పచ్చికా పల్లం నుండి వెదురుకుప్పం వరకు డబల్ రోడ్డు వేయలేని అసమర్థుడు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అని, వెదురుకుప్ప నుండి దేవళంపేట మీదుగా కొత్తపల్లి మెట్ట వరకు రోడ్డు వెడల్పు చేయలేని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అసమర్థుడని, నీ ఇంటికి జగన్మోహన్ రెడ్డి ఉపయోగపడినట్టు ఏ ఇంటికి ఉపయోగపడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబమంతా స్వార్థంతో నిండిపోయిందని, కుటుంబ అభివృద్ధి తప్ప, ప్రజాభివృద్ధిపై ఏమాత్రం అక్కరలేని అసమర్థుడు నారాయణస్వామి అని ఎద్దేవా చేశారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేని ఒక అసమర్థుడు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకోసారి ఎవరైనా పవన్ కళ్యాణ్ ను ప్యాకేజీ తీసుకున్నాడని మొరిగితే మూడు వేల మంది జనసైనికులు మూడు వేల చెప్పులతో కొడతామని తీవ్ర స్థాయిలో హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, వీర మహిళా విభాగం అధ్యక్షురాలు సెల్వి, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మండల కార్యదర్శి ప్రతాప్, కార్వేటి నగరం టౌన్ కమిటీ కార్యదర్శి మీనా పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోండి : చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం ( జనస్వరం )** : ధర్మవరంలో చేనేత వృత్తిని నమ్ముకుని వందల సంఖ్యలో చేనేత కార్మికులు జీవిస్తున్నారని, ప్రస్తుతం పవర్ లూమ్స్ రావడం వల్ల చేనేత పరిశ్రమ కుంటుపడడంతో మా జీవన ప్రమాణం ప్రశ్నార్థకమై అయిందని, చేనేత పరిశ్రమను రక్షిస్తూ, చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వగృహములో ఆదివారం చేనేత కార్మికులు శ్రీనివాసులు, లోకేష్ కృష్ణప్ప, వెంకటనారాయణ లతోపాటు దాదావు 40 మంది చేనేత కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం చేనేత కార్మికులు తాము పడుతున్న కష్టాలను వివరంగా చిలకం మధుసూదన్ రెడ్డికి తెలియజేశారు. ముడి సరుకులు విపరీతంగా పెరిగిపోయాయని, గత ఆరు నెలల నుండి పనిచేయడానికి పని లేదని, అరకొర చేసిన దానికి కూడా కూలి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, పవర్ లూమ్స్ లో తయారయ్యే చీరలు హ్యాండ్లూమ్. పేరు చెప్పి అమ్మకాలు జోరుగా జరగడంతో మా ఉపాధి కోల్పోతున్నామని, తాము అప్పుల పాలవుతున్నామని, మాకు ఆత్మహత్యలే శరణ్యమని బాధను వ్యక్తం చేశారు. చేనేత రిజర్వేషన్ చట్టంలో పవర్లూమ్స్, యజమానులు ఉల్లంఘించి, చట్టాన్ని అతిక్రమించి, విచ్చలవిడిగా పవర్లూమ్స్ ఏర్పాటు చేసుకొని, పట్టు చీరలు తయారు చేయడం ఎంతవరకు న్యాయమని వారు అడిగారు. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకున్న పాపాన పోలేదని వారు వాపోయారు. తదుపరి చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలను మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్ళి, చేనేత పరిశ్రమను కాపాడుకునేలా పోరాటాలు చేసి, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని, చేనేత సమస్యలు అన్ని తీర్చడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.

# స్ట్రీట్ లైట్స్ ను అమర్చాలని వినతిపత్రం అందించిన జనసేన నాయకులు

**హైదారాబాద్ ( జనస్వరం )** : గత కొద్ది రోజులుగా బీరంగూడ కమాన్ నుంచి కృష్ణారెడ్డి పేట వెళ్లే దారిలో రాత్రి పూట స్ట్రీట్ లైట్స్ ఆన్ చేయట్లేదు కానీ Advertisement Hoarding boards కి సంబంధించిన లైట్స్ మాత్రం ఎప్పుడు ఆన్ చేసి ఉంటున్నాయి. స్ట్రీట్ లైట్స్ ఆన్ చేయకపోవడం వలన బైక్స్ మీద, కాలినడకన ఆ మార్గమధ్యంలో వెళ్లే వాళ్లకు మరియు రోడ్ క్రాస్ చేసే వాళ్లకు చాలా ఇబ్బంది అవుతుందని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తరచుగా యాక్సిడెంట్ జరుగుతూ ఉన్నాయి. రీసెంట్ గా ఒక ఫ్యామిలీ బైక్ మీద నుంచి కింద పడ్డారు. గత కొద్ది రోజులుగా ఇలాంటి సంఘటనలు గమనిస్తూనే ఉన్నామని అన్నారు. ఆ దారిలో ప్రయాణించే ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ తరఫున అమీన్ పూర్ మండలం AE గారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ యడమ రాజేష్ , నాయకులు చంద్రకాంత్, శ్రీకాంత్, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేటలో పవనన్న ప్రజా బాట కార్యక్రమం

**రాజంపేట ( జనస్వరం )** : జనసేనపార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన వారాహి విజయ యాత్ర విజయవంతం అవ్వాలని శ్రీకోదండరామస్వామి వారి ఆశీసులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి ప్రజాసంక్షేమ అభ్యున్నతి కోసం జనసేన ప్రభుత్వ స్థాపనకు ప్రజల దృష్టి మార్చాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. అలాగే ఉమ్మడి కడపజిల్లా రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట మండలంలో రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న 98వ రోజు పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు! జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ప్రజల వద్దకు వెళ్ళి గత,ప్రస్తుత ప్రభుత్వాలు చూశారు.భావితరాల భవిష్యత్తు కోసం జనసేనపార్టీ వైపు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలోనే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని ఆయనకు ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.



# యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న వాసగిరి మణికంఠ

గుంతకల్ ( జనస్వరం ) : పాతగుంతకల్ కు చెందిన యువత కోరిక మేరకు వాసగిరి మణికంఠ గారి సౌజన్యంతో మూడు క్రికెట్ బ్యాట్లను స్థానిక యువతకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి క్రీడాకారులను ప్రోత్సహించాలని అనంత జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడాకారులు ఎన్నో రకాల ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళ క్రీడాకారిణిల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. దీంతో చాలామంది మహిళా క్రీడాకారులు క్రీడలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలన్నారు, అలా జరగాలంటే యువతి, యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్రీడలతో ముఖ్యంగా నాయకత్వం లక్షణాలను, గెలుపోటములను తట్టుకునే శక్తి మరియు ఆరోగ్యం, మానసికోల్లాసంతోపాటు పాటు స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం వాసగిరి మణికంఠ గారిని యువకులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్ పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, అమర్ పాతగుంతకల్ యువకులు మధు, మనోజ్, రమణ, సూరి, ప్రతాప్, అల్లు మధు, చిరు, మస్తాన్, అనిల్, శీనా, హరి, మహేష్, గణేష్ తదితరులుపెద్ద ఎత్తునయువకులు పాల్గొన్నారు.



# ముద్రగడను ఏకీపారేసిన జనసేన నాయకులు గునుకుల కిషోర్




**నెల్లూరు ( జనస్వరం ) :** కాపు రిజర్వేషన్ల కోసం తెగ పోరాడిన ముద్ర నమ్మి వెంట నడిచిన వారిని మధ్యపెట్టి ఇన్నాళ్ళు గాఢ నిద్ర పోతున్నావా అంటూ కాపు నాయకులు ముద్రగడ పద్మనాభం పవన్ కళ్యాణ్ గారిపై రాసిన బహిరంగ లేఖను ఖండిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంతకాలంలో కోయిల ఎన్నికల వేళ కుల నాయకులు కూడా స్వప్రయోజనాలు కోసం ఏదో కూయటం ప్రారంభిస్తారు. కుల సమీకరణ కింద సర్దకుని ప్రజలను గొర్రెలు చేయాలని ప్రయత్నిస్తూనే ఉంటారు. వయసు అయిపోయి ఏదో వ్యాసాలు రాస్తున్న పెద్దమనిషి రామకోటి రాసుకుంటే పుణ్యమైనాదక్కుతుంది. ఇష్టమొచ్చినట్లు మా నాయకుడి గురించి మాట్లాడితే కాపు యువత ఉపేక్షించే పరిస్థితిలో లేదు. మీ బావ ప్రకటనలకు ఇదే సమయమా ఎన్నికలు ముందు ఉండడంతో డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారు. నమ్మి తోడు నడిచిన వారి అందరి ఆశలపై నీళ్లు చల్లారు. ఆ తర్వాత కనిపించింది కూడా లేదు మళ్ళీ ఈరోజు వచ్చి ఏదో చెప్తున్నారు. ఎవరి ముద్రగడ పద్మనాభం ఈయన పార్టీకి గాని మరియు కులానికి గాని ఏమైనా చేశారా అని యువకులు అడుగుతున్నారు. నేను కూడా గత తొమ్మిది సంవత్సరాల నుంచి రాజకీయంగా రాజకీయ ప్రత్యర్థులను సమర్ధించిందిగాని వ్యతిరేకించింది గాని చూడలేదు. మంత్రిగా ఉన్నప్పుడు మాత్రం కాపులకు ప్రవేశం లేదు అని పెట్టిన ఈయన కూడా మాట్లాడుతున్నారు. వైసీ నాయకులు వైసిపి నాయకులు అనేక సందర్భాల్లో కాపు నా కొడుకులని మరియు నా అమ్మా మొగుడు అని దుర్భాషలాడడం తమరికి కనపడలేదా. కాకినాడలో ఆడపడుచుల్ని ఇష్టమొచ్చినట్లు మాట్లాడి వారిపై దాడి చేసిన పరిస్థితి తమ కళ్ళకి కనపడ లేదా... ఆరోజు రిజర్వేషన్ల కోసం పోరాడిన తమరు ఖరాకండిగా కాపులకు రిజర్వేషన్ ఇవ్వలేము అని చెప్పినప్పుడు తమ నోరు మూగబోయిందా...లేక బహిరంగ లేఖ రాయటానికి చేయి పనిచేయ లేదా కాపు బిడ్డలకు విదేశీ విదేశీయులు విదేశంలో చదువుకోడానికి ఏర్పాటు చేస్తా అన్న రుణ కార్యం కల్పించలేకపోయిందీ వైసీపీ ప్రభుత్వం దానికి ప్రశ్నించడానికి తమకి జ్ఞానం లేకుండా పోయింది. తమరు మనోభావాలు దెబ్బతింటే మడిచి జేబులో పెట్టుకోగలరు, మా నాయకుడిని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఉపేక్షించేది లేదు. కులమతాలకు అతీతంగా యువత పవన్ కళ్యాణ్ గారిని ఫాలో అవుతున్నారు వారు గెలవాలని కోరుకుంటున్నారు. కలిసి పోటీ చేస్తామని సీఎం వేరొకరని మీకు ఎవరైనా చెప్పారా... మోసం చేసావ్ అని మరొకసారి మాట్లాడితే మర్యాదగా ఉండదు. పెద్ద మనిషి అని కూడా చూడకుండా మాట్లాడాల్సి వస్తుంది జాగ్రత్త.. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో కాపు సంక్షేమ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ సుధామాధవ్, శివ, సురేష్, కేశవ, రమేష్, ప్రతాప్, హరి, ఖలీల్, సుమంత్, వెంకీ, తేజ తదితరులుపాల్గొన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్ట్ దిగువ ప్రాంతాల్లో పర్యటించిన రామ శ్రీనివాస్



**రాజంపేట ( జనస్వరం ) :** అన్నమయ్య ప్రాజెక్ట్ వరద బాధిత ప్రాంతాల్లో జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు, స్థానికులతో కలిసి అక్కడ ప్రాంతాల్లో పర్యటించి ఆయన మాట్లాడుతూ వరద తాకిడికి ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో దెబ్బతిని ప్రమాదానికి గురై 2 సంవత్సరాల కాలం కావస్తోంది. అప్పట్లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 6 నెలల్లోనే ప్రభుత్వం తరపున వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారు కూడా ఒక నెలలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి భాదితులకు నివాసం కల్పిస్తామని హామీ ఇచ్చి నెల రోజులు పూర్తి అవ్విపోయి 2వ నెల జరుగుతున్న అరకొర ఇళ్ళ నిర్మాణ పనులు చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెప్తూ, పబ్లిసిటీ పెంచుకుంటున్నారు తప్ప అక్కడ పనులు అంతంత మాత్రమే జరుగుతున్నాయి అని అన్నారు. ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వెంటనే అన్ని రకాలుగా అక్కడి ప్రాంత ప్రజలను ఆదుకోవాలని జనసేనపార్టీ తరపున రామ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, స్థానికులు పాల్గొన్నారు.

## కరప మండల వ్యాప్తంగా త్రాగునీటి మంచినీటి కొరత తీర్చాలని విన్నపం



**కరప ( జనస్వరం ) :** కరప మండల వ్యాప్తంగా గ్రామాలలో త్రాగునీటి సమస్య చాలా తీవ్ర స్థాయికి చేరింది. కరప మండలం కరప గ్రామ శివారు పేపకాయల పాలెం, గొర్రిపూడి, గురజనాపల్లి, ఉప్పలంక ఒంటి గ్రామాల్లో త్రాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. త్రాగునీరు పది రోజులకు ఒకసారి మాత్రమే అందుతుంది. సరైన త్రాగునీరు లేక టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలు సోకి హాస్పటల్ పాలవుతున్నారు. మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ జనసేన పార్టీ తరపున కరప మండల ప్రజల తరపున మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారిని కోరడం జరిగింది.

## రోడ్డుపై ఉన్న గుంతలను పుడ్చాలని జనసేన నాయకుల నిరసన



**సర్వేపల్లి ( జనస్వరం ) :** సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలం మొగులూరుకి వెళ్లే రోడ్డు ఐదు కిలోమీటర్లు అస్తవ్యస్తంగా ఉంది. రోడ్డుపై ఉన్న గుంతలను పుడ్చాలని బుధవారం నిరసన తెలియజేసిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు. ఆయన నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సొంత మండలం. అయితే పొదలకూరు నుండి మొగులూరుకు వెళ్లే రోడ్డు ఐదు కిలోమీటర్ల వరకు అస్తవ్యస్తంగా ఉంది. రోడ్డుపైన ఎందుకని ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం గుంటలను కూడా పూడ్చే స్థితిలో లేదా మళ్లీ మూడోసారి ఎట్ల గెలవడం లేదు. కాబట్టి దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకుంటే సరిపోద్ది అనే ఆలోచనతో ఎక్కడెక్కడ నిధులు ఉన్నాయి. ఎక్కడెక్కడ గ్రావెల్ ఉంది. ఎక్కడెక్కడ భూములు ఉన్నాయి. వాటి వరకు మింగేస్తే సరిపోద్ది అనే ఆలోచనతో ఉన్నాడా, ఇకనైనా కళ్ళు తెరిచి అస్తవ్యస్తంగా ఉన్న ఐదారు కిలోమీటర్ల రోడ్లపై ఉన్న గుంటలను పోర్చండి సార్. మీకు ఎన్నోసార్లు నిరసనల రూపంలో తెలియజేశాం. ఈ కార్యక్రమంలో సంజూ రాకేష్, ఖాజా, శ్రీహరి, పవన్, ప్రసాద్, వంశీ, గోపాల్, కార్తీక్, y. పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తుత్తి ఉద్యమ నాయకులు ముద్రగడకు పోతిన మహేశ్ బహిరంగ సవాల్




విజయవాడ ( జనస్వరం ) : వంగవీటి మోహన్ రంగా గారి పేరుని అడ్డుపెట్టుకొని రాజకీయంగా ఎదిగింది తమరే కదండీ.తమరు 2019 నుంచి కాపు రిజర్వేషన్ ఉద్యమానికి శాశ్వత ముగింపు ఎందుకిచ్చారండి. తమరు కాపు రిజర్వేషన్ ఉద్యమం చేసింది కాపుల అభివృద్ధి సంక్షేమం కోసం కాదని కేవలం వైఎస్సార్సీపీని, జగన్మోహన్ రెడ్డి గారిని అధికారంలోకి తెచ్చేందుకు రాష్ట్రంలో అన్ని వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకే కదండి. తుని రైలు దగ్ధం ఘటన తమరికి ముందే తెలుసు కదండీ? కానీ అమాయకులైన కాపు యువతను ప్రలోభ పెట్టి రెచ్చగొట్టి వారి జీవితాలను బలి చేశారు కదండీ. పిఠాపురంలో తమరు పోటీ చేయాలని వైసిపితో ముందే ఒప్పందం కుదుర్చుకున్నారు కదండీ. మా జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి రెండు రోజులు పర్యటన పిఠాపురంలో విజయవంతమై లక్షల మంది బహిరంగ సభకి హాజరై విజయవంతం చేయగానే తమరి ఓటమి ఖరారు అయిపోయిందని మీ ఆశలు అడియాశలు అయ్యాయనే అక్కసుతోనే మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిపై విషం చిమ్ముతూ లేఖలు రాస్తున్నారు. వంగవీటి మోహన రంగా గారి కుమారుడు వంగవీటి రాధాకృష్ణ గారిపై సీఎం జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వంలో వారిని చంపేందుకు రెక్కీ నిర్వహిస్తే తమరు కనీసం స్పందించలేదు ఒక్క లేఖ కూడా రాయలేదు కదండీ. వంగవీటి మోహన రంగా గారిని హత్య చేయించిన వారి కుటుంబాలతో తమరు ఆనందంగా మాట్లాడుతారు ఆప్యాయతతో వడ్డిస్తారు. ఇవన్నీ నిజమే కదా అండి. అపార్ట్మెంట్ కొనిపించడంలో తమకు సహకరించిన ఇద్దరు వేరే పార్టీ నాయకుల పేర్లు కూడా తమరు బయటకు చెప్పాలండి.

## అమీన్పూర్ మండల కమిటీని నియమించిన రాజేష్ యడమ



హైదరాబాదు ( జనస్వరం ) : పటాన్ చెరువు నియోజకవర్గంలోని అమీన్పూర్ మండల కమిటీని నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేష్ యడమ నియమించారు. ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ కోసం మరింత కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ జెండా ఎగురవేసే విధంగా ప్రజల్లో కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రదక్షిణలు చేసినా కూడా ఈసారి వైసీపీ ఎమ్మెల్యేలు గెలవరు



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 307వ రోజున 9వ డివిజన్ నవాబుపేట FCI కాలనీలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి గారు ఆరు నెలలకోసారి ఎమ్మెల్యేలతో మీటింగ్ పెట్టుకోవడం, వాళ్ళను తిట్టడం పరిపాటిగా మారిపోయిందని అన్నారు. గడపగడపకు తిరగండని ఎమ్మెల్యేలకు జగన్ క్లాసులు తీసుకుంటుంటే, అసలేమాత్రం అభివృద్ధి లేకుండా ఈ ముఖం పెట్టుకుని ఎమ్మెల్యేలు తిరుగుతారని అన్నారు. గడపగడపకు తిరగడం కాదు కదా, గడపగడప ముందు ప్రదక్షిణలు చేసినా కూడా వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. వీరంతా ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత వైఫల్యం చెందిన ప్రభుత్వంలో ఎమ్మెల్యేలుగా అప్రతిష్ఠను మూటగట్టుకున్నారని, ఇక మంత్రుల పరిస్థితి మరింత ఘోరం అని ఎద్దేవా చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ పవన్ కళ్యాణ్ గారే ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారని, అందుకు అనుగుణంగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పవనన్న ప్రజాబాటకు అపూర్వ స్పందన లభిస్తోందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోకూరి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు



రాజంపేట ( జనస్వరం ) : ఉమ్మడి కడప జిల్లా నందలూరు మండలం నడిగడ్డ గ్రామంలో ఉండే పోకూరి ఆంజనేయ , పోకూరి చిన్నయ్య కుటుంబాలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళల సహాకార్యంతో వారి కుటుంబాలకి 75,000/- ఇవ్వడం జరిగింది. నందలూరు మండల జనసేన యువ నాయకులు ప్రశాంత్ భారతాల గారు మాట్లాడుతూ ప్రజల బాగోగుల కోసం ప్రజల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ జనసేన పార్టీ అని తన గ్రామం లో సభ్యత్వం తీసుకుని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే జనసైనికుడి కుటుంబానికి రాజంపేట నాయకుల సహకారంతో ఆర్థిక సహాయం చేయడం గొప్ప పరిణామం మరియు గొప్ప విషయం అని పేర్కొన్నారు. మలిశెట్టి వెంకట రమణ గారి ఆదేశాల మేరకు ప్రజా బాట కార్యక్రమం 99వ రోజు ఘనంగా ప్రశాంత్ భారతాల గారి ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వారు ఎం . వెంకటేశ్వరావు ,లీగల్ సెల్ కత్తి సుబ్బారాయుడు, రాటాల రామయ్య, వీరమహిళా రెడ్డి రాణి, రైల్వే కోడూరు నాయకులు వర్ధనగారి ప్రసాద్, మర్రిరెడ్డి ప్రసాద్ , శ్రీధర్ ,మని , అనంతరాయులు, రామ శ్రీనివాస్ ,నందలూరు మండల నాయకులు తిప్పాయపల్లి ప్రశాంత్, మస్తాన్, ఎల్కచర్ల హరి, ఈశ్వర్, గోపికృష్ణ, భాస్కర్ పంతులు , పోకూరి నరేష్ , పోకూరి మల్లికార్జున, మిరియం నాని మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశి తోట నుండి కార్వేటి నగరం సముదాయం వరకు నిరసన ర్యాలీ

**కార్వేటి నగర్ మండలం ( జనస్వరం ) :** కాశి తోట వీధిలో నివాసముంటున్న ఒక నిరుపేద జనసేన మహిళ సెల్వి కోసం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. గతంలో మూడుసార్లు ఇంటి నిర్మాణ మంజూరు పత్రం కొరకు వినతి పత్రం సమర్పించినా స్పందన రాలేదు. ఈ ర్యాలీ బాధితురాలు ఇంటి వద్ద నుండి గాండ్ల మిట్ట మీదుగా కార్వేటినగరం ఎంపీడీఓ సముదాయం వరకు నిర్వహించడం జరిగింది. సమదాయము నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆఫీస్ వద్దకు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న వినూత్న రీతిలో పొర్లుదండాలు పెడుతూ నిరసన తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం లోపు గ్రౌండ్ చేయడానికి అన్ని అనుమతులు ఇస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఒకవేళ శుక్రవారం సాయంత్రం లోపు కొలతలు ఇవ్వకపోతే శనివారం ఉదయం నుండి ఆమరణ దీక్ష చేస్తామని డాక్టర్ యుగంధర్ పొన్న తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు గృహ నిర్మాణ శాఖ సంబంధిత అధికారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. స్వామి అసమర్ధుడని తెలుస్తోందని, అందుకే ఇంతటి వ్యతిరేకత నియోజకవర్గం లో అలుముకొని ఉన్నదని తెలిపారు. నిరుపేద ప్రజలకు అండగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించే వరకు వీరోచితమైన పోరాటం చేయడానికి జనసేన పార్టీ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారికి ఒక అవకాశం ఇవ్వండి, నియోజకవర్గంలో సర్వరంగ సమగ్ర అభివృద్ధిని తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల బూత్



కన్వీనర్ అన్నామలై, మండల ప్రధాన కార్యదర్శి దేవేంద్ర, సోమశేఖర్, హరీష్, మండల కార్యదర్శి రూపేష్, నవీన్, టౌన్ కమిటీ ఉపాధ్యక్షురాలు మీనా, ప్రధాన కార్యదర్శి మనీ, సూర్య, కార్యదర్శి మహేంద్ర, జనసైనికులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు మీరు హద్దు మీరి ప్రవర్తిస్తే మేము కూడా హద్దు మీరాల్సి ఉంటుంది



**గుంటూరు ( జనస్వరం ) :** ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం లో ఈరోజు నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యత వహిస్తున్న అంబటి రాంబాబు గారు ఆయన శాఖ మంత్రి దృష్టి పెట్టకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన వారాహి యాత్రపై నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ ఉన్నారు. ఈమధ్య తలకి రంగు వేసుకోవడం మానేసి తెల్ల జుట్టుతో తిరుగుతున్న అంబటి రాంబాబు గారికి ఎంతోకొంత బుద్ధి మారుతుందని, పెద్దమనిషి తరహాలో వ్యవహరిస్తారని అందరం భావించాం. అయినప్పటికీ ఆయన ప్రవర్తన ఎలాంటి మార్పు లేకపోగా ఇంకా బుద్ధి లేకుండా తయారవుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఇంతకుముందు ఎవరికో పిచ్చోడికి ఇచ్చారు, తర్వాత అంబటి రాంబాబు గారికి ఇచ్చాక ఎంతో కొంత అనుభవం ఉన్న వ్యక్తి అని ఇరిగేషన్ మీద శ్రద్ధ వహిస్తారని అందరం భావించాం. కానీ అలాంటిదేమీ లేకుండా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంతవరకు పంట కాలువ నుండి గంపెడు మట్టి కూడా తీయకపోవడం ఇది చేతగాని తన నిదర్శనమని ఎద్దేవ చేశారు. అలాగే జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పార్టీ ప్రస్థానాన్ని తమకు నచ్చిన విధంగా కొనసాగిస్తున్నాయని, మధ్యలో అంబటి రాంబాబు గారికి వచ్చిన బాధ ఏంటని హెచ్చరించారు. మా ప్రచారానికి మాకు నచ్చిన పేరు పెట్టుకుంటాం ఆ పేరు విషయంలో కూడా అంబటి రాంబాబు గారు వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. అలాగే అంబటి రాంబాబు గారిని నిలువరించడం జనసైనికులకు పెద్ద పని కాదని, జన సైనికులకు ఉన్న సంస్కారంతోనే అంబటి రాంబాబు గారు రోడ్లమీద తిరగ కలుగుతున్నారని లేదంటే ఎప్పుడో రోడ్లు మీద నిలవరించే వాళ్ళమని తెలియజేశారు. ఇప్పటికైనా అంబటి రాంబాబు గారు హద్దుల్లో ఉండే ప్రవర్తిస్తే మంచిదని, అలాకాని పక్షంలో జనసైనికులు కూడా హద్దు మీరి ప్రవర్తించాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఇటీవల సత్తెనపల్లి నియోజకవర్గం లో ప్రతిపక్ష పార్టీలో చేరిన ఒక నాయకుడు జన సైనికులను ప్రలోభ పెడుతున్నారని అది మంచి పద్ధతి కాదని తెలియజేశారు. అలాగే సత్తెనపల్లి నియోజకవర్గంలో పోటీ చేసేది జనసేన పార్టీ అని, పొత్తులపై తుది నిర్ణయం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు తీసుకుంటారని, అప్పటివరకు జన సైనికులు యధావిధిగా అంతకు ముందు లాగానే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు రామచంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శులు శిరిగిరి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మల్లేశ్వరి చట్టాల త్రినాథ్, పట్టణ నాయకులు వల్లెపు శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటస్వామి, అల్లం శెట్టి వెంకటేశ్వర్లు, రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు అంచుల అనేష్, నకరికల్లు ఉపాధ్యక్షులు నాగూర్ వలి,శిరిగిరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల నిర్లక్ష్యంతో ఇద్దరు చిన్నారులు మృతి : ఖండించిన జనసేన నాయకులు

**పూతలపట్టు ( జనస్వరం ) :** యాధమరి మండలంలోనీ తెళ్లరాలపల్లి గ్రామంలోనీ పాఠశాల ముందు నాడు నేడు పనుల కోసం తవ్విన గుంతలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. పాటశాల ముందు నాడు నేడు పనులకోసం వై.సి.పి.నాయకులు తవ్వినగుంత గత ఒక సంవత్సరంగా ఇలానే ఉందని,ఈ విషయము మండల విద్యాశాఖ అధికారి, నిత్యం పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులు, కూడా చూస్తూ ఉండిపోయారు అని జనాసేన పార్టీ మండల అధ్యక్షులు బి.కుమార్ ఖండించారు శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ, మరియు వై.సి.పి.నాయకుల నిర్లక్ష్య వైఖరితో ఇద్దరు చిన్నారులు మృతి చెందారని. దీనికి కారకులైన అధికారులు , వై.సిపి.నాయకులపై చర్యలు చేపట్టాలని, చిన్నారుల కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల జనసేన పార్టీ నాయకులు మృతిచెందిన చిన్నారులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ప్రధాన కార్యదర్శి వేముల పవన్, సంయుక్త కార్యదర్శిఎస్.కార్తి, జనాసైనికులు వెంకటేష్, ప్రభాకర్, దిల్లిబాబు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి వచ్చిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్

**విజయనగరం ( జనస్వరం )** : అన్ని కులాలను కలుపుకొని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి వచ్చిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ పై అవాకులు, చవాకులు వాగుతుంటే సహించేది లేదని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు హెచ్చరించారు. దీనిపై శనివారం ఉదయం ఆయన కార్యాలయంలో మీడియాతో సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకాపులు,చినకాపులు సామాజిక వర్గానికి చెందిన బొత్స సత్యనారయణ, ముద్రగడ పద్మనాభం కు జగన్మోహన్ రెడ్డి పాలనలో జరుగుతున్న అక్రమాలు,దారుణాలు, అన్యాయాలు తెలియ లేదా అని ప్రశ్నించారు. కేవలం ఉద్యమం పేరుతో మీరు సాధించింది శూన్యమని, జగన్ వద్ద మెప్పు కోసం, పదవులకోసం, పవన్ కళ్యాణ్ ను లక్షంగా చేసుకొని నోటికి వచ్చినట్లు వాగుతున్నారని, ఇటువంటి చులకన రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. మరో సీనియర్ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర మొదలు పెట్టగానే వైఎస్సార్సీపీ నాయకులు పేర్ని నాని, బొత్స సత్యనారయణ, ముద్రగడ పద్మనాభం వంటి చాలా మంది పవన్ కళ్యాణ్ పై దుర్భాషలాడుతూ విరుచుకు పడుతున్నారని, బొత్స సత్యనారయణ ఐతే ఏకంగా పవన్ కళ్యాణ్ గూండా అని, జనసైనుకులు రౌడీలు అని నోటికి వచ్చినట్లు పేలుతున్నారని, ఆ మాటలను జనసేన తరుపున ఖండిస్తూ, ఆ మాటలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటీని మరచి, ప్రజా పాలనను ఏకంగా మరుగున పడేసారని అన్నారు. ఈ వైసీపి నాయకులు



ప్రజల సంక్షేమం కోసం కాకుండా ఒక్క ఎమ్మెల్యే, ఎంపి లేని జనసేన పార్టీ ను చూసి ఇలా వాగుతున్నారంటే.. కేవలం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు, పార్టీకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఇటువంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో ఈ వైసీపీ నాయకులకు తగిన విధంగా గుణపాఠం, సమాధానం దొరుకుతుందని హెచ్చరించారు.

## ప్రజా సంక్షేమమే జనసేన ధ్యేయం : కందుల నాగరాజు

**జనస్వరం ( జనస్వరం )** : ప్రజా సంక్షేమమే జనసేన ధ్యేయమని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 65వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు, చేపడుతున్న కార్యక్రమాలు, కొనసాగిస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజలు జనసేన వెంటే ఉన్నారని చెప్పారు. అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో ఆ ప్రభావం కనిపిస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ మెజార్టీ సీట్లు సాధిస్తుందని పేర్కొన్నారు. విశాఖలో కూడా జనసేన పార్టీ తన ప్రభావాన్ని చూపిస్తుందని వెల్లడించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో తాను చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందన్నారు.



నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తుందన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం మారితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల తర్వాత అధికార మార్పు జరగడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆర్ నరేంద్ర కుమార్,రూప,సిహెచ్ ప్రసాద్, రాజు, సన్నీ, లక్ష్మి,శివ, శ్రీనివాస్, అంతోని శేఖర్, మంగ, కుమారి, దుర్గ, జానకి, రాజేశ్వరి, సునిత, దక్షిణ నియోజవర్గం యువ నాయకులు కేదార్నాథ్, బద్రీనాథ్ జనసేన నాయకులు, వీర మహిళలు పలువురు పాల్గొన్నారు.

## అన్నమయ్య జలాశయం ముంపు బాధితులకు న్యాయం చేయాలి

రాజంపేట ( జనస్వరం ) : అన్నమయ్య జలాశయం కట్ట తెగిపోవడంతో గుర్రై సర్వస్వం కోల్పోయిన బాధితులకు త్వరితగతిని న్యాయం చేయాలని జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపుకు గురైన బాధితులకు ఇంకా ఎత్తైన ప్రాంతంలో గుట్టపై ఐదు సెంట చొప్పున స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని సీఎం జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం తొగరు పేట మందపల్లి లేఔట్లలో 49 మందికి స్థలాలు కేటాయించారన్నారు కొండ ప్రాంతంలో నిర్మాణానికి అనుకూలంగా లేవని 120 మంది వాటిని తీసుకోలేదన్నారు ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ వాటిని పూర్తిగా విడుదల చేయకపోవడంతో ఇల్ల నిర్మాణం మందకొడిగా సాగుతుందన్నారు 135 ఇల్లు గుణాధి దశలోనే ఉన్నాయన్నారు మిగిలిన ఇల్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఇప్పటికీ ఏడాదిన్నర దాటిన ఇళ్ళ నిర్మాణం పూర్తి కాలేదు అన్నారు ఇల్లు కోల్పోయిన వారిలో కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లి తలదాచుకుంటున్నారని మరికొందరు గుడారాల్లో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గిరిజన ప్రాంతాల్లో డ్రైనేజ్ మంచినీటి సమస్య నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**పాడేరు ( జనస్వరం )** : డి.గొందూరు గ్రామంలో, జనసేనపార్టీ మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ పర్యటించారు. అలాగే మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలకు కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే, డి. గొందూరు ,గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురౌతున్నారు. ఇక్కడ మంచినీటి సౌకర్యం లేక, నీరు కలుషితం కారణంగా అనేక



మంది అనారోగ్యాలకు గురిఅవుతున్నారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటానికి ప్రజలకు దొంగ వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకున్న తర్వాత ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే గ్రామంలో అనేక సమస్యల మీద దృష్టి పెట్టి ముక్తకంతంతో పని చేస్తాం అని తెలిపారు. అలాగే ఇక్కడ డ్రైనేజ్ సమస్య వల్ల ప్రజలు అనారోగ్యలకు గురి అవుతున్నారు. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు, గిరిజనులకు న్యాయం చేయవలసిన ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి బజన వేయడానికి తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ రోజు మీరు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో గిరిజనులు సమస్య ఉంది అని జనసేన పార్టీ తెలపడం చాలా బాధాకరం. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాను అని అధికారం లోకి వచ్చిన మీరు ఆ పదవికి అనర్హుడు అని తెలిపారు. తక్షణమే మీ పదవులకు రాజీనామా చేయాలని, గిరిజన అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మంచినీటి సౌకర్యం, డ్రైనేజ్ సమస్య నెరవేర్చాలేని ,మరుక్షణం నిరసన కార్యక్రమం ఉద్రిక్తం చేస్తాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే జనసేన పార్టీ అధికారంలోకి రాగానే డి. గొందూరుగ్రామంలో అనేక సమస్యల మీద దృష్టి పెట్టి నిజాయితీగా పనిచేస్తాం అని తెలిపారు. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో తెలియజేశారు. అలాగే గిరిజన అభివృద్ధికి మార్పుకి శ్రీకారం చుట్టి జనసేన అద్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి ఒక్క అవకాశం ఇవ్వవలసినదిగా కోరడం జరిగింది ప్రతి గ్రామంలో ప్రజలు జనసేన పార్టీ కి గణంగా ఆహ్వానం అందడంతో మురళీకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే జనసేన పార్టీ బలోపేతానికి ప్రజలు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాడేరు మండల అధ్యక్షులు. నందొలి. మురళీకృష్ణ, దేముల్లు, పోతురాజు, కొండబాబు, సత్తిబాబు, అనేక మంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## జనసేన ప్రభుత్వంలో ముస్లింల జీవన ప్రమాణ స్థాయిని పెంచుతాం

'ఎవరు ఏ మతాన్ని నమ్మినా, ఏ దేవుడిని పూజించినా ఎవరికీ ఇబ్బంది లేదు. కేవలం రాజకీయాల కోసం మతాన్ని వాడుకునే వారితోనే అందరికీ ఇబ్బంది' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. భారతదేశంలో ముస్లింలు ఏనాటికీ మైనార్టీలు కాదు.. ఈ దేశం మనందరిదీ అన్నారు. ముస్లింల భద్రత, గౌరవానికి ఏ మాత్రం భంగం వాటిల్లకుండా జనసేన పార్టీ చూసుకుంటుందని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారాహి విజయ యాత్రలో భాగంగా మంగళవారం కాకినాడలో ముస్లిం ప్రతినిధులతో శ్రీ పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భారత దేశంలో సమాజం వేరు, రాజకీయ పార్టీలు వేరు. మైనార్టీలు అనగానే సంపూర్ణంగా అవకాశాలు ఉండవనే భావన మొదట మీ మనసులో నుంచి తొలగించండి. భారతదేశం కులాల సమాజం. ఒక్క దళితుల్లోనే 14 రకాల ఉప కులాలు ఉన్నాయి. రాజకీయాల్లోకి రావడానికి ముందు మతాలు, మత ఘర్షణలపై చాలా అధ్యయనం చేశాను. మత ప్రాతిపదిక భారతదేశం, పాకిస్థాన్ రెండు దేశాలుగా విడిపోవడం వరకు క్షుణ్ణంగా తెలుసుకున్నాను. మహమ్మద్ అలీ జిన్నా గారే హిందు, ముస్లింలు కలిసి ఉండలేరు... ముస్లింలకు ప్రత్యేక దేశం కావాలని పెట్టిన ప్రతిపాదన మేరకు దేశ విభజన జరిగింది. దేశ విభజన సమయంలో అనేక మంది ఆడపడుచులు ఇబ్బందులు పడ్డారు. ఈ సమయంలో జరిగిన మత ఘర్షణల వల్ల దాదాపు రూ. 10 లక్షల మంది మరణించారు. కొంతమంది హిందువులు పాకిస్థాన్ లో ఉండిపోతే ముస్లింలు కొంతమంది భారతదేశంలో ఉండిపోయారు. పాకిస్థాన్ లో హిందువులపై దాడులు జరుగుతాయి, బలవంతంగా మత మార్పిడిలు జరుగుతాయి. ఎదురు తిరిగితే చంపేస్తారు. ఇక్కడ మాత్రం ఒక ముస్లింకు అన్యాయం జరిగినా ఇంకో హిందువు అండగా నిలబడతాడు. ముస్లింలు కూడా మా



సోదరులు అనుకోబట్టే అబ్దుల్ కలాం గారు రాష్ట్రపతి అయ్యారు. అజారుద్దీన్ భారత్ క్రికెట్ జట్టుకు కెప్టెన్ అయ్యారు. వ్యక్తుల్లో మంచి, చెడులు గురించి మాట్లాడుకోవాలి తప్పితే మతం గురించి కాదు. పూర్వం భారతదేశంలో ఇస్లాం మతం రాకమునుపు మా దేవుడు గొప్ప అంటే మా దేవుడు గొప్ప అని శైవులు, వైష్ణవులు కొట్టుకున్నారు. ఏ మతంలోనైనా విపరీతవాదాన్ని అందరం ముక్త కంఠంతో ఖండించాలి.

# వైసీపీ ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటానికే ప్రథమ ప్రాధాన్యం

నాడు – నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తున్నామని పాలకుల ప్రచార ఆర్భాటం తప్ప క్షేత్రస్థాయిలో కనీసం ఆడబిడ్డలకు మరుగుదొడ్లు కూడా లేవని, ఇది ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి పాఠశాలలో నాలుగేళ్ల క్రితం మరుగుదొడ్లు కూల్చేసి ఇప్పటి వరకు నిర్మించలేదని ఆ పాఠశాలకు చెందిన బాలికలు శ్రీ పవన్ కళ్యాణ్ ఎదుట మొరపెట్టుకున్నారు. టాయిలెట్స్ లేకపోవడంతో కాలకృత్యాలు తీర్చుకోవడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వారాహి విజయయాత్రలో భాగంగా గురువారం అమలాపురంలో "జనవాణి- జనసేన భరోసా" కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది తరలివచ్చి వారి సమస్యలను శ్రీ పవన్ కళ్యాణ్ కి విన్నవించారు. తొలుత తపస్వి శ్రీ భగవాన్ బాలయోగీశ్వరులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు శ్రీ పవన్ కళ్యాణ్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రజాసమస్యలను స్వయంగా విన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "కోనసీమ అల్లర్ల సమయంలో దాదాపు 250 మంది అమాయకులపై కేసులు పెట్టి వేధించారు. కనీసం కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా యువతను అరెస్టు చేశారు. ఒక కేసులో బెయిల్ వస్తే ఇంకో కేసు పెట్టి తీవ్రంగా వేధించారు. కేసులు తీసేశామని ఇటీవల ప్రకటించిన వైసీపీ ప్రభుత్వ




మాటలో ఏ మాత్రం నిజం లేదని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో అప్పటి కేసుల వల్ల ఇంకా చాలామంది ఇబ్బందుల్లోనే ఉన్నారు. దివ్యాంగులకు పెన్షన్ ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావడం లేదు. కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నాయని, రకరకాల నిబంధనల పేరు చెప్పి పెన్షన్లు పీకేస్తున్నారు. ఉద్యోగాల విప్లవం తీసుకొస్తాం... ప్రతి ఏడాది జనవరి 1వ తేదీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు కనీసం నోటిఫికేషన్లు ఇవ్వలేకపోయార"ని వైసీపీ తీరును ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ కందుల దుర్గేష్ పాల్గొన్నారు. పార్టీ నేత శ్రీ డి. వరప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# మత్స్యకారులు స్వయంశక్తి సాధకులు కావాలి

'దానశీలి శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ వారసులు మీరు.. తన, మన బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ సాయం చేసిన ఆ గొప్ప వ్యక్తి తరాల సంపద మీరు.. ప్రభుత్వం విదిలించే అరకొర సాయానికి దేహీ అనాల్సిన పని మీకు లేదు. మీరు పది మందికీ మత్స్యసంపదను పంచే సంపద సృష్టికర్తలు. మీరంతా స్వయంశక్తి సాధించే దిశగా పుట్టిందే జనసేన షణ్ముఖ వ్యూహం.. ప్రతి మత్స్యకారుడు ఆర్థికాభివృద్ధి సాధించి ఆనందంగా ఉండాలన్నదే మా లక్ష్యమ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మీకు బతికే హక్కు, సంపాదించే హక్కు ఉంది.. ఉపాధిని దెబ్బతీస్తే వారి మీద పోరాటం చేసే హక్కూ ఉంది. మీ పోరాటానికి జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు ఎన్నికల ప్రక్రియలో భాగం మాత్రమేనని, ప్రజా సమస్యల కోసం నిలబడడమే రాజకీయ పార్టీగా జనసేన నిలిచిపోతుందన్నారు. వ్యవసాయంతో పాటుగా మత్స్య సంపదను సేకరించే మత్స్యకారులను సమంగా చూస్తామన్నారు. మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "మత్స్యకార సోదరులందరికీ ఓ బాధ్యత గల రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా నా కమిట్ మెంట్ ఎలా ఉంటుందో మీకు తెలియాలి. 2009లో తెలంగాణలోని ఓ గిరిజన తండాలో తాగునీటి కోసం ఓ అంధ వృద్ధురాలు కన్నీరు పెట్టుకుంటే, ఆ రోజు ఆ తాగునీటి సమస్యను తీర్చేందుకు అధికారం వస్తేనే చేయాలని భావించలేదు. వెంటనే సొంత డబ్బుతో స్నేహితులను పంపి బోరు వేయించాను. పదవి కోసం అయితే నేను ఇంత తపన పడనవసరం లేదు. ఇంత మందితే ఇన్ని మాటలు పడాల్సిన అవసరం లేదు.

# అమాయక యువతపై వెంటనే కోనసీమ అల్లర్లు కేసులు తీసివేయాలి

* అహింసాయుత మార్గాలే ఉద్యమానికి ఊపిరి
* సమస్య ఏదైనా వస్తే శాంతియుతంగా చర్చలు జరుపుదాం
* సమాజ హితం కోసం కూలీలా పని చేయడానికి వచ్చాను
* అమలాపురం కార్యకర్తలు, నాయకుల సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్

'కోనసీమ నీరు, తిండి, గాలిలో పౌరుషం ఉంటుంది. ఈ నేలలో బడబాగ్ని దాగి ఉంది. అన్యాయం, తప్పు జరిగితే ఊరుకునే తత్వం ఉండదు. మనుషుల్ని ఇక్కడి వారు ఎంతగా ప్రేమిస్తారో, అభిమానం ఎంతగా చూపుతారో, వారి కోపం కూడా అంతే తీవ్రంగా ఉంటుంది. అయితే పోరాటాలు ఎప్పుడు అహింసాయుత మార్గాల్లో జరగాలి. ఏ ఉద్యమమైనా హింసాయుత వాతావరణంలోకి వెళితే ఆ ఉద్యమం నీరుగారిపోతుంది' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ అన్నారు. వారాహి విజయ యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం అమలాపురంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎదుటి వారి హక్కులకు భంగం కలగనీయకుండా మన హక్కులు కాపాడుకోవాలి. ఎదుటి వారి హక్కులకు నువ్వు భంగం కలిగిస్తే కచ్చితంగా అది తప్పే. చట్టం అందరికీ సమానంగా ఉండాలి. నేరం చేసిన వ్యక్తి ఏ కులంలో ఉన్నా ఆ కులంలోని వారు వెనకేసుకురాకూడదు. ఒక దళిత డ్రైవర్ను హత్య చేసి ఇంటికి పార్సిల్ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు మా కులం వాడు అని, 13 ఏళ్ల బాలుడిని పెట్రోల్ పోసి తగులపెట్టిన వారు మా కులానికి చెందిన వారని వారికి వంత పాడుతామా..? తప్పు చేసిన వారు ఏ కులంలో ఉన్న కచ్చితంగా మూకుమ్మడిగా ఖండించాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల నుంచి ఎన్నికైన వారు కేవలం తమ కులానికే ప్రతినిధి కారు. రేపటి రోజున ఇక్కడి నుంచి శ్రీ రాజబాబు ఎమ్మెల్యే అయితే దళిత వర్గానికి మాత్రమే కాదు అందరికీ ప్రతినిధి అవుతారు. పవన్ కళ్యాణ్ తప్పు చేసినా కఠినంగా ఉండే చట్టాలు అవసరం. సమాజంలోని ప్రతి ఒక్కరికి సమాన న్యాయం ఉండాలి అన్నది జనసేన లక్ష్యం.

* ముందుగా ఆత్మ విమర్శ చేసుకోవాలి

సమాజంలో బలమైన మార్పు రావాలని అందరికీ ఉంటుంది. అలా అనుకునే వారంతా ముందుగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. సమాజంలో మనం ఎక్కడ ఉన్నాం.. ఏం ఆలోచిస్తున్నాం? అనేది ఆత్మావలోకనం చేసుకోవాలి. ముందుగా మనం మారాలి. మార్పు ఎలా కోరుకుంటున్నామో అలా మనం మారితే కచ్చితంగా మార్పు మన నుంచే మొదలవుతుంది అని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి. ప్రజల కోసం నేను మరో కూలీలా పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను. నేను సమాజాన్ని పూర్తిగా అర్థం చేసుకొని రాజకీయాల్లోకి వచ్చిన వాడిని. నన్ను ప్రజల కోసం పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాల్సిన బాధ్యత నా అభిమానులదే. అమలాపురాన్ని ఐక్యంగా ఎ-వన్ నగరంగా తీర్చిదిద్దుదాం. కోనసీమలో కచ్చితంగా జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిద్దాం. నా పర్యవేక్షణలో కార్యాలయం కోనసీమలో పెట్టేలా చర్యలు తీసుకుంటాను" అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా



అధ్యక్షులు శ్రీ కందుల దుర్గేష్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ శెట్టిబత్తుల రాజబాబు పాల్గొన్నారు.

* శ్రీ పవన్ కళ్యాణ్ కి వెండి పూల దండ బహూకరణ

జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానంతో అమలాపురం మండలం సమనస గ్రామానికి చెందిన శ్రీ మామిడిపల్లి దొరబాబు 511 వెండి పూలతో తయారు చేయించిన ప్రత్యేక దండను శ్రీ పవన్ కళ్యాణ్ కి శుక్రవారం బహూకరించారు. గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి తీసుకువచ్చిన దండను శ్రీ పవన్ కళ్యాణ్ మెడలో వేశారు. ఆయనకు సకల శుభాలు కలుగాలని ఈ సందర్భంగా మామిడిపల్లి దొరబాబు కుటుంబం ఆకాంక్షించారు.

# రాజకీయాలు మాకొద్దనే ఆలోచన సమాజానికి చేటు

'వైసీపీ లాంటి పార్టీలు చేస్తున్న రాజకీయాలు చూసి ఓ వర్గం ప్రజల్లో రాజకీయాల మీద అనాసక్తి పెరిగిపోయింది. డాక్టర్లు, లాయర్లు, పారిశ్రామికవేత్తలు, మేధావులు, ఔత్సాహికులాంటివారు రాజకీయాలు, సంబంధిత ప్రక్రియపై అనాసక్తి చూపుతున్నారు. ఇలాంటి కుళ్లు రాజకీయాలు మాకెందుకు అన్న భావన వారిలో బలపడిపోయింది. పెన్షనర్ల స్వర్గంగా పేరున్న కాకినాడ లాంటి నగరాల్లో ప్రజలు బయటికి వచ్చి ఓటు వేసేందుకు కూడా ఇష్టపడడం లేదు. ఓ విధమైన తటస్థస్థితికి చేరుకుని ఓటు వేయాలంటే అయిష్టత పెరిగిపోయింది. రాజకీయం మనకు సంబంధం లేని వ్యవస్థ అన్న ఆలోచనలు సమాజానికి చేటు' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. సమాజం పట్ల బాధ్యతలేని పాలకుల వల్ల వ్యవస్థ మొత్తం గాడి తప్పుతుందన్నారు. వారాహి విజయ యాత్రలో భాగంగా సోమవారం కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు, మేధావులు, డాక్టర్లు, లాయర్లు, విద్యావేత్తలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. వారి వారి రంగాల్లో ఎదురౌతున్న సమస్యలు, అనుభవాలపై చర్చించారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "పాలకులు బాధ్యతగా వ్యవహరించనప్పుడు యంత్రాంగం సక్రమంగా పని చేయదు. ఒక చిన్నపాటి పరిశ్రమ స్థాపించాలని ఎవరైనా అనుకుంటే ఏళ్ల తరబడి అనుమతులురావు. ఇలాంటి పరిస్థితుల మధ్య ఎందరో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను పూర్తిగా చంపేసింది. ఎక్కడ చూసినా ఏదో రకమైన దోపిడి. నా మటుకు నేను మీరు అడిగారు కదా అని నోటికి వచ్చిన హామీ ఇచ్చి వదిలేయలేను. ప్రతి వర్గానికీ ఉపయోగపడే విధంగా జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన తేవాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. ప్రజల నుంచి వచ్చిన చిన్నపాటి ఆలోచనలను పాలసీలుగా తీసుకురావాలన్న దిశగా ముందుకు వెళ్తున్నాం. వ్యవస్థలు క్లీన్ గా ఉండబట్టే శ్రీ సత్య నాదెళ్ల లాంటి వారు ప్రపంచం చెప్పుకునే స్థాయికి ఎదిగారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల అతి పెద్ద ఆదాయ వనరుగా ఉన్న ఆక్వా పరిశ్రమ దెబ్బతింది. ఒక విధానం లేని అర్బనైజేషన్ వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ స్థాయి సౌకర్యాలు లేకపోయినా ఆ స్థాయిలో ప్రభుత్వం నుంచి బాదుడు తప్పడం లేదన్న విషయాలు మేధావులు, ప్రముఖుల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా తెలుస్తున్నాయి. సమాజంలో పేరుకుపోయిన రుగ్మతలన్నింటికీ చీడపట్టిన రాజకీయ వ్యవస్థే కారణం. వీటన్నింటి పరిష్కారానికి జనసేన పార్టీ ఓ చారిత్రక పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు వేస్తుంది. ఆ దిశగా సమాజాన్ని జాగృతం చేయాలని అన్నారు. ఈ భేటీలో కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు, మేధావులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.